# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 8


శుక్రవారం, మే 9, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## దేశ భద్రతే తమకు ముఖ్యమని, దాడులకు ప్రతిదాడులు తప్పవు

### పాకిస్థాన్‌కు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరిక

న్యూ డిల్లీ మే 8 : పాకిస్థాన్‌కు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మరో వార్నింగ్ ఇచ్చారు. దేశ భద్రతే తమకు ముఖ్యమని, దాడులకు ప్రతిదాడులు తప్పవని హెచ్చరించారు. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని.. మరిన్ని సైనిక దాడులకు సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.పిఒకెలో ఉగ్రవాదులను వేటాడుతున్నామని.. రెచ్చగొడితే..చూస్తూ ఊరుకోమని.. దాడులు చేసేందుకు భారత సైన్యం పూర్తిగా సిద్ధంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు.



## పాక్‌కు గట్టి షాక్..



# లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసం చేసిన భారత్



## పాక్ దాడులకు దీటుగా జవాబిద్దాం

దిల్లీ: ఉద్రిక్తతల్ని పెంచాలని భారత్ అనుకోవడం లేదని, పాక్ దాడిచేస్తే మాత్రం దీటుగానే జవాబిస్తామని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లలో తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై సైన్యం చేసిన దాడుల్లో కనీసం 100 మంది కరడుగట్టిన ముష్కరులు, వారి అనుచరులను అంతమొందించామని వెల్లడించారు. అత్యంత కచ్చితత్వంతో భారత సైన్యం పనిచేసిందని కొనియాడారు. దీనికోసం ఉద్దేశించిన 'ఆపరేషన్ సిందూర్' కొనసాగుతోందని చెప్పారు. ఈ ఆపరేషన్ గురించి వివరించేందుకు గురువారం పార్లమెంటు గ్రంథాలయ భవనంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. దాడులు జరిపిన తీరును తొలుత ఆయన వివరించారు. వివిధ పార్టీలకు చెందిన నేతలు లేవనెత్తిన అంశాలకు సమాధానమిచ్చారు.

**అమాయకులకు నష్టం కలగనివ్వలేదు**

"దాడుల్లో అమాయకులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకున్నాం. సైనికులు చూపిన ధైర్యసాహసాలు మనకు గర్వకారణం. నాణ్యమైన ఆయుధాలు మనవద్ద ఉన్నాయి. ఆయుధ తయారీలో చాలావరకు స్వయంసమృద్ధి సాధించి ప్రపంచ మార్కెట్‌లోకి అడుగుపెడుతున్నాం. ఆయుధ తయారీలో బ్రాండ్ భారత్ తనదైన గుర్తింపు పొందింది" అని రాజ్‌నాథ్ తెలిపారు. రూ.24,000 కోట్ల మేర ఉన్న ఆయుధాల ఎగుమతి విలువను రూ.50,000 కోట్లకు తీసుకెళ్లాలని, భారత ఆయుధ సంపత్తి గొప్పదనాన్ని త్వరలోనే ప్రపంచం గుర్తిస్తుందని చెప్పారు.

### యుద్ధ విమానాలతో దాడికి పాక్ విఫలయత్నం

### జమ్మూ, రాజస్థాన్, పంజాబ్‌లపైకి ప్రయోగం

### విమానాశ్రయం, సైనిక కేంద్రాలే లక్ష్యం..

### ఆత్మాహుతి డ్రోన్లను ప్రయోగించిన శత్రు దేశం

### 3 ఫైటర్ జెట్లసహా అన్నింటినీ చిత్తుచేసిన భారత సైన్యం

న్యూ డిల్లీ మే 8 : బీపాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టి షాకిచ్చింది. పాక్ గగనతల రక్షణ వ్యవస్థలపై భారత సైన్యం విరుచుకుపడింది. ప్రతీకార దాడులకు ప్రయత్నించిన దాయాది దేశానికి కోలుకోలేని దెబ్బ కొట్టింది.పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' ను విజయవంతంగా చేపట్టిన విషయం తెలిసిందే. దీనికి ప్రతీకారంగా భారత్‌లోని 15 నగరాల్లోని సైనిక స్థావరాలపై పాకిస్థాన్ దాడులు చేసేందుకు ప్రత్నించిందింది. బుధవారం రాత్రి, ఇవాళ తెల్లవారుజామున భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులతో దాడులకు పాక్ ప్రయత్నించినట్లు రక్షణ శాఖ తెలిపింది. అయితే, ఆ దాడులను భారత బలగాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయి.జమ్ము కశ్మీర్, పంజాబ్, గుజరాత్, శ్రీనగర్, పఠాన్‌కోట్, అమృత్‌సర్, లూథియానా, చండీగఢ్ సహా ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లోని భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని పాక్ దాడులకు ప్రయత్నించినట్లు తెలిపింది. వీటిని సమర్థవంతంగా అడ్డుకున్నట్లు పేర్కొంది. పాక్ మిస్సైళ్లను గగనతలంలోనే పేల్చేసినట్లు వెల్లడించింది. ఈ క్రమంలోనే లాహోర్ లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ధ్వంసమైనట్లు తెలిపింది. పాకిస్థాన్ వైమానిక రక్షణ రాడార్లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని ధ్వంసం చేసినట్లు రక్షణ శాఖ తెలిపింది. హార్పీ డ్రోన్స్ ను ఉపయోగించి పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను నిర్వీర్యం చేసినట్లు ప్రకటించింది. మరోసారి కవ్వింపులకు పాల్పడితే ప్రతిదాడులు తప్పవని తీవ్రంగా హెచ్చరించింది.మరోవైపు ఎల్‌వోసీ వద్ద పాక్ కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూనే ఉంది. కుప్వారా, బారాముల్లా, యురి, పూంఛ్, మెందార్, రాజౌరి సెక్టార్లలో పాక్ కాల్పులకు పాల్పడుతోంది. మోర్టార్లు, భారీ శతఘ్నులతో దాడులకు తెగబడుతోంది. పాకిస్తాన్ దాడుల నేపథ్యంలో భారత్ ప్రతిదాడులు చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది.






## పాకిస్తాన్ దాడులను తిప్పికొట్టిన భారత్

### 15 ప్రాంతాల్లో దాడులకు యత్నం

న్యూఢిల్లీ, మే 8 : పాకిస్తాన్ 2025 మే 7-8 తేదీ రాత్రి డ్రోన్లు, క్షిపణులను ఉపయోగించి అవంతిపూర్, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపూర్థల, జలంధర్, లూధియానా, ఆదంపూర్, భట్టింద, చండీగఢ్, నల్, ఫలౌది, ఉత్తరలై, భుజ్‌తో సహా ఉత్తర, పశ్చిమ భారతదేశంలోని అనేక సైనిక స్థావరాలపై దాడి చేయడానికి ప్రయత్నించింది.భారత సైన్యం యుఎస్ గ్రిడ్, వాయు రక్షణ వ్యవస్థ ద్వారా ఈ దాడులను అడ్డుకుంది. ఈ దాడుల శిథిలాలు ఇప్పుడు అనేక ప్రదేశాల నుంచి స్వాధీనం చేసుకుంది. ఇవి పాకిస్తాన్ దాడులను నిర్ధారిస్తున్నాయి. దీంతో పాకిస్తాన్‌లోని అనేక ప్రదేశాల్లో వాయు రక్షణ రేడార్, ఇతర వ్యవస్థలను భారత సాయుధ దళాలు లక్ష్యంగా చేసుకున్నాయి. కీలకమైన సోర్స్ ప్రకారం, భారత సైన్యం లాహోర్‌లోని ఒక వాయు రక్షణ

- మిగతా 2వ పేజీలో



## హైడ్రా అంటే కొందరికి కడుపు మంట

**హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదు..**

**ఆక్రణదారులను అడ్డుకోవడానికే..**

**హైదరాబాద్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, మే 08: హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు.మన పూర్వీకులు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు.




## భారత్ వైపు కన్నెత్తి చూస్తే.. భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే

### సీఎం రేవంత్ హెచ్చరిక

హైదరాబాద్: ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసేవారికి ఈ భూమ్మీద నూకలు చెల్లినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్‌లో చేపట్టిన ర్యాలీలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉగ్రమూకలకు ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. "పాక్ ఉగ్రవాదులు, పాక్ పాలకులు, అంతర్జాతీయ ముఖచిత్రంలో ఉన్న ఏ దేశమైనా సరే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత సార్వభౌమత్వంపై దాడి చేయాలనుకొని.. భారత్ వైపు కన్నెత్తి చూస్తే ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే. భూమ్మీద మీరు నివసించేందుకు అర్హత కోల్పోయినట్లే. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు ఉండొచ్చు. భిన్న సిద్ధాంతాలు ఉండొచ్చు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఉగ్రవాదుల పీచమణిచేందుకు ఏ చర్య తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇదీ భారతీయుల స్ఫూర్తి" అన్నారు.

**ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం..**

"బ్రిటిష్ వాళ్ల నుంచి శాంతి ద్వారానే భారత్‌తో పాటు పాక్‌కు కూడా స్వేచ్ఛా వాయువులు అందించి అమరుడయ్యారు మహాత్ముడు. ఆయన ఇచ్చిన చేసిన శాంతియుత పోరాటం వల్లే మనం ఈరోజు స్వేచ్ఛను

- మిగతా 2వ పేజీలో


### భారత్ -పాక్ మధ్య ఉద్రిక్తతలు..

## అవసరమైతే జోక్యం చేసుకునేందుకు సిద్ధమన్న ట్రంప్..!

2లో

న్యూ డిల్లీ మే 8: పాకిస్తాన్, పీవోకేలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడి చేసింది. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రమూకల స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ క్రమంలో భారత్-పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు





## ఉద్రిక్తతలకు తెరలేపింది పాకిస్థానే

### - 'ఆపరేషన్ సిందూర్'పై భారత్

ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నామని, సైనిక స్థావరాలు కాదని భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తలకు తొలుత పాకిస్థాన్ తెరలేపిందని పేర్కొంది. ఏప్రిల్ 22న పహల్గాంలో పాక్ ఉగ్రమూకల దాడితో ఇది మొదలైందని తెలిపింది. అంతర్జాతీయ సమాజానికి దాయాది దేశం తప్పుడు సమాచారం అందిస్తోందని పేర్కొంది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఈ వివరాలు వెల్లడించారు.

**ఐరాసకు ఆధారాలు..**

"పహల్గాం దాడులకు తామే బాధ్యులమని టీఆర్ఎఫ్ రెండుసార్లు ప్రకటించుకుంది. మరోవైపు.. తమ దేశంలో ఉగ్రవాదులు లేరని పాక్ చెబుతోంది. టీఆర్ఎఫ్ అనేది లష్కరే తొయిబా ముసుగు సంస్థ అని ఎన్నోసార్లు చెప్పాం. ఐరాసలో పహల్గాం ఉగ్రదాడి

- మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
శుక్రవారం, 9 మే 2025

## భారత్ వైపు కన్నెత్తి చూస్తే.. భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే

(మొదటి పేజీ తరువాయి)

అనుభవిస్తున్నాం. ఆయన శాంతి సిద్ధాంతాన్ని పుణికి పుచ్చుకున్న భారతీయులు శాంతిని కోరుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తూ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచే దిశగా కొనసాగుతున్నారు. మా శాంతి ఆకాంక్షను చేతగానితనంగా భావించి ఎవరైనా మా భూభాగంలో కాలుమోపి.. మా ఆడబిడ్డల నుదుట సిందూరాన్ని తుడిచేయాలని అనుకుంటే.. ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం. ఆపరేషన్ సిందూర్(%ాజూవతీఠ్ఱశీఅ ాఱఅంశీశీతీ%) ద్వారానే మిమ్మల్ని నేలమట్టం చేసే శక్తి మా వీర జవాన్లకు ఉంది. ఆ వీర జవాన్‌లకు 140 కోట్ల భారతీయులు అండగా నిలబడతారని ఈ ర్యాలీ ద్వారా సందేశం ఇవ్వదలచుకున్నాం" అన్నారు.

**సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్‌లో భారీ ర్యాలీ**

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన ఈ ర్యాలీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు కొనసాగింది. జాతీయ జెండాలను చేతబూని ర్యాలీగా ముందుకు సాగారు. సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఈ ర్యాలీలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ విజయశాంతి, సచివాలయ ఉద్యోగులు, మాజీ సైనికాధికారులు, భారీ సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు.

## ఉద్రిక్తతలకు తెరలేపింది పాకిస్థానే

### - 'ఆపరేషన్ సిందూర్'పై భారత్

(మొదటి పేజీ తరువాయి)

చర్చల్లో టీఆర్ఎఫ్ పాత్రను పాక్ వ్యతిరేకించింది. అయితే, దీనిపై తగిన ఆధారాలను ఐరాసకు ఇప్పటికే అందించాం. ఆ సంస్థ గురించి వివరించాం" అని విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు.

**ఉగ్రవాదులకు అధికారికంగా అంత్యక్రియలు..**

"ఉగ్రవాదానికి పాకిస్థాన్ కేంద్రంగా ఉందనే విషయం ఇప్పటికే ఎన్నోసార్లు రుజువైంది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదంతో భారత్ తీవ్రంగా నష్టపోయింది. ముంబయి, ఉరి, పుల్వామా, పఠాన్‌కోట్ దాడులు కొన్ని ఉదాహరణలు. ఉగ్రదాడుల్లో పాక్ ప్రమేయం ఉందన్న ఆధారాలను ఎన్నోసార్లు బయటపెట్టాం. ఎన్ని ఆధారాలు చూపినా.. పాక్ పట్టించుకోలేదు. ఉగ్రవాద వ్యతిరేక దర్యాప్తులను నిలిపివేసింది. ఒసామా బిన్ లాడెన్‌ను అమరవీరుడని ఎవరు కొనియాడారో చెప్పక్కర్లేదు. ఐరాస నిషేధించిన ఉగ్రవాదులకు పాకిస్థాన్ నిలయంగా ఉంది. ఉగ్రవాదాన్ని వదులుకునేందుకు పాక్ ఇప్పటికీ సిద్ధంగా లేదు. ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేయడం పాక్‌లో ఆచారం" అని విదేశాంగశాఖ కార్యదర్శి వెల్లడించారు.

**మతం రంగు..**

"ఆపరేషన్ సిందూర్'లో సామాన్య పౌరులు చనిపోయారనేది అవాస్తవం. ప్రార్థనా స్థలాలపై దాడి చేశామనేది కూడా అబద్ధమే. పాకిస్థాన్ స్థానికంగా కొన్ని ప్రార్థనా స్థలాలను దుర్వినియోగం చేస్తూ ఉగ్రస్థావరాలుగా చేసుకున్న మాట వాస్తవమే. పైగా.. సిక్కులను లక్ష్యంగా చేసుకొని కశ్మీర్‌లోని గురుద్వారాలపై దాడులు చేస్తోంది. తాజా దాడుల్లో ముగ్గురు సిక్కులు చనిపోయారు. సామాన్య పౌరులపై ఆ దేశం దాడులు చేస్తోంది. ఇప్పటివరకు 16 మంది చనిపోయారు. ఉగ్రవాద నిర్మూలనకు భారత్ చేస్తున్న ప్రయత్నాలకు పాకిస్థాన్ మతం రంగు పులుముతోంది. దాయాది దాడులను భారత్ ప్రజలు మతాలకు అతీతంగా ఖండిస్తున్నారు. సామాన్యులపై దాడులు చేస్తూ పాకిస్థాన్ ఉద్రిక్తతలను తీవ్రతరం చేస్తోంది" అని విక్రమ్ మిస్రీ తెలిపారు.

**సింధూ జలాలపై దుష్ప్రచారం..**

"సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ ఉల్లంఘిస్తోందని పాక్ దుష్ప్రచారం చేస్తోంది. 60 ఏళ్లుగా ఆ ఒప్పందాన్ని గౌరవించాం. స్నేహంలో భాగంగానే అది అమలవుతుందని ఆనాటి ఒప్పందంలో ఉంది. సీమాంతర ఉగ్రవాదాన్ని పాక్ ప్రోత్సహిస్తున్నందుకే దాని అమలును నిలిపేశాం. పాకిస్థాన్ ప్రస్థానమే అబద్ధాలతో మొదలైంది. అసత్యాలు పలకడం పాక్‌కు అలవాటే. అది మాకు ఆశ్చర్యం కలిగించలేదు. నీలం-జీలం ప్రాజెక్టును భారత్ లక్ష్యంగా చేసుకుందని పాక్ తప్పుడు ప్రచారం చేస్తోంది. సైనిక స్థావరాలు లక్ష్యంగా చేసుకోలేదు. కేవలం ఉగ్రస్థావరాలే భారత్ లక్ష్యమని చెప్పాం. అసత్య ప్రచారాల పర్యవసానాలకు పాకిస్థాన్‌దే బాధ్యత" అని విదేశాంగశాఖ వెల్లడించింది.

# పాకిస్తాన్ దాడులను తిప్పికొట్టిన భారత్




(మొదటి పేజీ తరువాయి)

వ్యవస్థను ధ్వంసం చేసింది.భారతదేశం ఈ దాడికి అదే శైలిలో అదే తీవ్రతతో, అదే ప్రాంతంలో ప్రతీకారం తీర్చుకుంది. ఈ ఉదయం భారత సాయుధ దళాలు పాకిస్తాన్‌లోని అనేక వాయు రక్షణ రేడార్, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నాయి. లాహోర్‌లోని ఒక వాయు రక్షణ వ్యవస్థ పూర్తిగా డీయాక్టివ్ అయ్యిందనే వార్తలు వస్తున్నాయి. భారతదేశం ఇప్పటికే పాకిస్తాన్‌లోని ఏ సైనిక ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకోలేదు. ఇదే విషయాన్ని తన ప్రకటనలో కూడా చెప్పింది. ఇరు దేశాల మధ్య యుద్ధాన్ని పెంచడం భారత్ ఆలోచన కాదని కూడా తెలిపింది. ఇది కేవలం ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేయడమేనని పేర్కొంది. పహల్గామ్ సహా దేశంలో జరిగిన ఉగ్రదాడులకు ప్రతీకారంగానే ఈ దాడి చేసినట్టు వెల్లడించింది. డ్రోన్లు, క్షిపణులను ఇంటిగ్రేటెడ్ కౌంటర్ %ఖాూా% గ్రిడ్, వైమానిక రక్షణ వ్యవస్థలు ఛేదించామని మంత్రిత్వ శాఖ తెలిపింది. "ఈ దాడులతో వెలుగు చూసిన శిథిలాలు పాకిస్తాన్ దాడులను రుజువు చేస్తున్నాయని. వీటిని అనేక ప్రదేశాల నుంచి స్వాధీనం చేసుకుంటున్నారు" అని ప్రభుత్వం తెలిపింది.భారత్‌లోని సైనిక స్థావరాలను టార్గెట్ చేసినందుకు రియాక్షన్ అంతే సీరియస్‌గా ఉంది. గురువారం భారత సాయుధ దళాలు పాకిస్తాన్‌లోని అనేక ప్రదేశాలలో ఉన్న వైమానిక రక్షణ రాడార్లు మరియు వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని లాహోర్‌లోని వైమానిక రక్షణ వ్యవస్థను విజయవంతంగా నాశనం చేసినట్టు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. %నా%9 యూనిట్లపై భారత్ దాడి చేసింది. దీంతో పాకిస్థాన్‌కు వందల కోట్ల నష్టం వాటిల్లినట్టు తెలిసింది. %నా%-9 వాయు రక్షణ వ్యవస్థ నాశనం పాకిస్తాన్‌కు పెద్ద దెబ్బగా చెప్పవచ్చు. దీని ప్రతిధ్వని బీజింగ్ నుంచి ఇస్లామాబాద్ వరకు వినిపిస్తోంది. సోర్స్ ప్రకారం, పాకిస్తాన్ సైన్యం %నా%-9 క్షిపణి రక్షణ వ్యవస్థ యూనిట్లు డ్రోన్ దాడుల్లో భారీ నష్టాలను చవిచూశాయి. లాహోర్, సియాల్‌కోట్, గుజ్రాన్‌వాలా, రావల్పిండి, చక్వాల్, బహవల్పూర్, మియాన్‌వాలి, కరాచీ, చోర్, మియానో, అటాక్‌లలో ఇటువంటి డ్రోన్ దాడులు జరిగాయి, దీనిలో అదింగా నష్టం జరిగినట్టు తెలుస్తోంది. "భారత సాయుధ దళాలు పాకిస్తాన్‌లోని అనేక ప్రదేశాల్లో వైమానిక రక్షణ రాడార్లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నాయి. పాకిస్తాన్ మాదిరిగానే భారత రియాక్షన్ అంతకు మించి ఉంది. లాహోర్‌లోని వైమానిక రక్షణ వ్యవస్థను నార్మలైజ్ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది" అని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.





## నూతన పోప్‌గా రాబర్ట్ ప్రవోస్ట్.. 'పోప్ లియో'గా నామకరణం



నూతన పోప్‌గా అమెరికాకు చెందిన రాబర్ట్ ప్రవోస్ట్ ఎన్నికయ్యారు. ఆయన్ను పోప్ లియోగా పిలువనున్నారు. 133 మంది కార్డినల్‌లు శతాబ్దాల నాటి సంప్రదాయాన్ని కొనసాగిస్తూ.. అత్యంత రహస్యంగా సమావేశమై తదుపరి పోప్‌ను ఎన్నుకున్నారు. దీనికి సూచనగా వాటికన్‌లోని ప్రాచీన సిస్టిన్ చాపెల్ చర్చి పొగగొట్టం నుంచి తెలుపురంగు పొగ వెలువడింది. పోప్‌గా ఓ అమెరికన్ ఎన్నిక కావడం చరిత్రలోనే ఇది తొలిసారి.

నూతన పోప్ ఎన్నిక ఖరారుతో ప్రజల హర్షధ్వానాలతో సెయింట్ పీటర్స్ స్క్వేర్ హోరెత్తింది. అత్యున్నత కార్డినల్ నూతన పోప్ పేరు ప్రకటించారు. తొలుత నూతన పోప్ పుట్టిన పేరును లాటిన్‌లో చదివి, అనంతరం 'పోప్ లియో' పేరును వెల్లడించారు. అనంతరం నూతన పోప్ తొలిసారి ప్రజలకు బహిరంగంగా కనిపించారు. ఇటీవల పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూతతో ఈ ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే.

### భారత్ -పాక్ మధ్య ఉద్రిక్తతలు..

## అవసరమైతే జోక్యం చేసుకునేందుకు సిద్ధమన్న ట్రంప్..!



మద్దతు ప్రకటించారు. అవసరమైతే జోక్యం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు. ఇరుదేశాలు ఉద్రిక్తతలు తగ్గిస్తాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత్-పాక్‌ల దాడులు దాడులు భయంకరంగా ఉన్నాయన్నారు. తనకు రెండుదేశాలతో మంచి సంబంధాలున్నాయని.. తనకు వారి గురించి బాగా తెలుసునన్నారు. ఇద్దరు శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకొని దాడులను ఆపాలని తాను కోరుకుంటున్నారన్నారు. తక్షణం దాడులను ఆపుతారని ఆశిస్తున్నట్లు చెప్పారు. రెండుదేశాలు పరస్పరం దెబ్బతీసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాను ఏదైనా సహాయం చేయగలిగితే అందుబాటులో ఉంటానన్నారు.ఇంతకు ముందు భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై ట్రంప్ స్పందిస్తూ 'ఇది త్వరగా ముగియాలని ఆశిస్తున్నాను. ఇది మంచిది కాదు.. మేం ఓవల్ ఆఫీస్‌లోకి అడుగుపెడుతున్నపుడే ఈ విషయం తెలిసింది. కొంతమంది ఇలాంటి దాడి జరిగే అవకాశం ఉందని ఊహించారు. వీరు శతాబ్దాలుగా ఒకరిపై ఒకరు పోరాడుతూనే ఉన్నారు. ఇప్పుడు అయినా ఇది ముగిసిపోవాలి' అంటూ వ్యాఖ్యానించారు. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. దీనికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. ఉగ్రమూకలకు చెందిన తొమ్మిది కీలక ప్రదేశాలపై భారత త్రివిధ దళాలు సంయుక్తంగా విరుచుకుపడ్డాయి.దాదాపు 25 నిమిషాల పాటు జరిగిన ఈ ఆపరేషన్‌లో లష్కరే తోయిబా జైషే మొహమ్మద్ ), హిజ్బుల్ ముజాహిదీన్ తదితర గ్రూపులకు చెందిన స్థావరాలపై మిస్సైల్స్‌తో దాడి చేసింది. దాడుల తర్వాత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రపంచంలోని కీలక మిత్రదేశాలతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి గల కారణాలను వివరించారు. అమెరికా ఎన్ఎస్ఏ మార్కో రూబియో, యూకే జోనాథన్ పావెల్, సౌదీ అరేబియాకు చెందిన ముసైద్ అల్ ఐబాన్, యూఏఈకి చెందిన షేక్ తహ్నూన్ బిన్ జాయెద్, అలీ అల్ షంసి, రష్యాకి చెందిన సెర్గీ షోయిగు, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ, ఫ్రాన్స్‌కు చెందిన ఇమ్మాన్యుయేల్ బోన్, జపాన్‌కు చెందిన మసటకా ఒకానోతో మాట్లాడారు. అలాగే, విదేశాంగ మంత్రి జైశంకర్ సైతం జపాన్, జర్మనీ, ఫ్రాన్స్, స్పెయిన్ విదేశాంగ మంత్రులతో చర్చలు జరిపారు.

# నిస్సహాయితా... నిజాయితా...

హైదరాబాద్, మే 8, (వాయిస్ టుడే) : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి బహిరంగంగా చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని, అప్పుల భారం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన చేసిన ప్రకటనలు నిజాయతీగా చెప్పే ప్రయత్నమా లేక నిస్సహాయతను బహిర్గతం చేసే చర్యనా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నాయకుడు సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని, ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపాలని భావించే సమాజంలో, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు రాష్ట్ర ఇమేజ్‌ను, కాంగ్రెస్ పార్టీ అవకాశాలను ఎలా ప్రభావితం చేస్తాయన్నది కీలక చర్చ.రేవంత్ రెడ్డి పదే పదే రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం వదిలిన అప్పుల భారంతో సమస్యలు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. ఈ వ్యాఖ్యలను కొందరు నిజాయతీగా, బహిరంగంగా సత్యాన్ని చెప్పే ప్రయత్నంగా చూస్తుండగా, మరికొందరు ఇది రాజకీయంగా తప్పుడు సంకేతాలను పంపుతుందని విమర్శిస్తున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్థిక సంక్షోభాన్ని బహిరంగంగా ప్రకటించడం వల్ల ప్రజల్లో ఆందోళన పెరుగుతుందని, పెట్టుబడిదారులు రాష్ట్రంపై విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. అయితే, రేవంత్ రెడ్డి ఈ ప్రకటనల ద్వారా గత ప్రభుత్వ వైఫల్యాలను హైలైట్ చేసి, ప్రజలకు వాస్తవ పరిస్థితిని వివరించాలని భావిస్తున్నట్లు కూడా కనిపిస్తోంది.పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలతో సహా అనేక హామీలు ప్రజల్లో భారీ ఆశలను రేకెత్తించాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత, ఉచిత బస్సు పథకం, రైతు రుణమాఫీ వంటి కొన్ని హామీలను అమలు చేసినప్పటికీ, ఇతర హామీల అమలు విషయంలో ఆలస్యం జరుగుతోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దీనికి కారణమని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. కానీ, సామాన్య ప్రజలకు ఖజానా స్థితితో సంబంధం లేకుండా, హామీలు అమలు కావాలనే ఆశ ఉంటుంది. ఈ నేపథ్యంలో, ఆర్థిక సంక్షోభం గురించి మాట్లాడటం వల్ల ప్రజల్లో నిరాశ పెరిగే అవకాశం ఉందని విమర్శకులు అంటున్నారు.రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల గురించి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆర్టీసీ ఉద్యోగులు, ఇతర సర్కారీ ఉద్యోగుల ఆందోళనలను మరింత తీవ్రతరం చేశాయి. వేతనాలు, బకాయిల చెల్లింపు విషయంలో ఆలస్యం కారణంగా ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె బాట పట్టే ఆలోచనలో ఉన్నారు. ఖజానాలో డబ్బులు లేవని ముఖ్యమంత్రి చెప్పడం వల్ల ఈ ఆందోళనలు తగ్గుతాయా లేక మరింత ఉధృతమవుతాయా అన్నది ప్రశ్న. ఉద్యోగుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సందర్భంలో, రేవంత్ రెడ్డి నాయకత్వ శైలి, సమస్యలను ఎదుర్కొనే విధానం తీవ్ర పరీక్షకు గురవుతోంది.కేంద్ర మంత్రులు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా మరింత వివాదాస్పదమయ్యాయి. ఈ ప్రకటనలు ఒకవైపు కేంద్రంతో సంబంధాల్లో ఒడిదొడుకులను సూచిస్తుండగా, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం బలహీనంగా కనిపించేలా చేస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి. కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టుల అనుమతులు సాధించడంలో రేవంత్ రెడ్డి ఎదుర్కొంటున్న సవాళ్లు నిజమైనవే అయినప్పటికీ, ఈ విషయాన్ని బహిరంగంగా చెప్పడం వల్ల ఆయన ఇమేజ్‌పై ప్రభావం పడుతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలోనూ చర్చకు దారితీసే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఆయన నిజాయతీగా మాట్లాడుతున్నారని



మంత్రి శ్రీధర్ బాబు వంటి నాయకులు సమర్థిస్తున్నప్పటికీ, పార్టీలోని అందరూ ఈ విధానాన్ని సమర్థించే అవకాశం తక్కువ. రాష్ట్ర ఆర్థిక సంక్షోభాన్ని బహిరంగంగా చర్చించడం వల్ల ప్రతిపక్షాలకు రాజకీయ ఆయుధం దొరికినట్లయిందని, ఇది కాంగ్రెస్ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపవచ్చని అంటున్నారు. ఈ పరిస్థితిలో, రేవంత్ రెడ్డి తన నాయకత్వ శైలిని సమతుల్యం చేసుకోవడం, సమస్యలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనే విధంగా వ్యవహరించడం కీలకం.

# లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మే 8(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన చౌదరిగారి కృష్ణవేణి కి రూ.49,00/-, వెలుగలా పుష్పమ్మ కు రూ.60,000/-, ఈరప్ప పంచల్ రూ.60,000/-, పల్లపు రేణుక రూ.60,000/-,60,000/- ల చెక్కులు పంపిణి చేశారు..అనంతరం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని పలు ఆహ్వానాలు వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు..నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... సిఎం సహాయనిధి పేద, మధ్యతరగతి ప్రజలకు కొండంత అండగా మారిందాన్నారు..ప్రజా ప్రభుత్వంలో ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు.. పేద,మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రలో మెరుగైన వైద్యం నిమిత్తం కాంగ్రెస్ ప్రభుత్వం లోక్ ను అందజేస్తుందన్నారు..తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..



## నిరుపేదలకు ఆర్థికంగా తనవంతు సహాయం అందించడంలో ముందుంటా

### కాలేకర్ కృష్ణారావు దంపతులు



కూకట్ పల్లి, మే 8(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ వివేక్ నగర్ లోని కమ్యూనిటీ హాల్లో గురువారం కాలేకర్ కృష్ణారావు సుమన్ దంపతుల వివాహ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కృష్ణారావు దంపతులు మాట్లాడుతూ తాము సికింద్రాబాద్ కావాడిగుడ వాస్తవ్యులమని భవసార్ క్షత్రియ (రంగరాజ్) వర్గానికి చెందిన వారికి నలుగురు కుమార్తెలు సంతానమని తెలిపారు. తాను చిన్ననాటి నుండి పేదరికం కుటుంబం నుండి వచ్చానాని పేదల కష్టం తెలుసునని వారికీ నావంతు సహాయంగా నగరంలో లో ఇలాంటి కార్యక్రమాలు పలు శుభకార్యాలు సందర్భాల్లో పేదలకు దానం చేశామని తెలిపారు. ఒక్కో కార్యక్రమంలో దాదాపు 100 నుంచి 200 వరకు ప్రతి ఒక్కరికి 25 కిలోల బియ్యం సంచి, చీరలు, పచ్చడి డబ్బాలు పంపిణి చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని పేదలకు చేరవేస్తామని కృష్ణారావు దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుమార్తెలు జవాకర్ అనిత, పోటే సునీత, అకోడే లక్ష్మీనారాయణ, అకోడే నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కృష్ణారావు హయాంలోనే ఇందిరానగర్ ఎంతో అభివృద్ధి

### ఇందిరానగర్ బస్తీ అధ్యక్షుడు గిరి

కూకట్‌పల్లి, మే 8(వాయిస్ టుడే) కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ డివిజన్ ఇందిరానగర్ లో మంచినీటి పైప్లైన్ ద్వారా కాలనీలో నల్లాలు ఏర్పాటు చేసి తాగునీరుకి ఇబ్బంది లేకుండా నల్లా నీటి విడుదలను ప్రారంభించారు.. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఒకప్పుడు ఇందిరానగర్ ప్రాంతం సరైన మంచి నీరు, డ్రైనేజ్, విద్యుత్ వ్యవస్థ లేక ఎంతో అల్లాడుతుండే వారుమని,కానీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషితో కాలనీ రూపురేఖలు మారిపోయాయని ఈ విధంగా అన్ని సౌకర్యాలు కల్పించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గిరి, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..

## బీరప్ప గడ్డలో ఫ్యానుకు వేసుకుని ఓ యువకుడు మృతి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఎలాంటి పని చేయకుండా జులాయిగా తిరుగుతూ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ ఉరి వేసుకుని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీరప్ప గడ్డలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన సంఘటన వివరాలు ప్రకారం ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం మంద సువర్ణకు ఇరువురు వీరు ప్రస్తుతం బీరప్ప గడ్డలో నివాసం ఉంటున్నారు. బాధితురాలు చిన్న కుమారుడు మంద ప్రవీణ్ కుమార్ (18) ఎలాంటి పని లేకుండా జులాయి గా తిరిగుతూ గురువారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కొక్కానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా పెద్ద కొడుకు పేరు ప్రదీప్ కు గత తొమ్మిది రోజుల నుండి ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్లో జాయిన్ అవ్వగా ఫిర్యాదురాలైన సువర్ణ ప్రతిరోజు ఆసుపత్రిలో అతని వద్ద ఉండి ఆయన బాగోగులు చూసుకునేదని పోలీసులు తెలిపారు. హాస్పిటల్ నుండి ఇంటికి గురువారం ఉదయం ఇంటికి వచ్చిన సువర్ణ ఇంటి తలుపులు తట్టగా, ఇంట్లో గడియ వేసి ఉండడంతో చుట్టుపక్కల వారిని ఇచ్చి గడియలు తొలగించి చూసేసరికి చిన్న కుమారుడు ఉరివేసుకొని మృతి చెందాడు. ఈ మేరకు సువర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సెక్టార్ ఎస్సై కోటేశ్వరరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి .....





## యాదాద్రి కొండపైన లక్ష పుష్పార్చన

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట ఈరోజు ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ ముఖమండపం నందు వైభవంగా లక్ష పుష్పార్చన నిర్వహించడం జరిగింది ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించడం జరిగింది.

# ప్రజల అభిప్రాయ సేకరణ క్యూఆర్ కోడ్? - స్కాన్‌లో, ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా బాలానగర్ ఎంపిక

కూకట్‌పల్లి: మే 8(వాయిస్ టుడే) : సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ జోన్ పరిధిలో పౌరులకు మెరుగైన సేవలను అందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ అనేక ప్రత్యేక ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ప్రధానంగా అందులో భాగంగా పోలీసశాఖ గురించి, స్టేషన్లలోని సిబ్బంది గురించి ప్రజలేమనుకుంటున్నారు, పోలీస్ స్టేషన్లలో ప్రజలకు సరైన ఆదరణ లభిస్తోందా? ఫిర్యాదుదారులతో సిబ్బంది ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు? అనే విషయాలు తెలుసుకోవడానికి పోలీస్ శాఖ ఇటీవల కొత్త ప్రయత్నం క్యూఆర్ కోడ్ ఫీడ్ బ్యాక్ విధానాన్ని చేపట్టింది. ఈ నేపథ్యంలోనే ఇటీవల ఈ ఫీడ్ బ్యాక్ ఆధారంగా డీజీపీ కార్యాలయం ప్రతినిధులు రాష్ట్ర పరదిలో 10 ఉత్తమ పోలీస్ స్టేషనలను ఏమిపిక చేశారు. అందులో భాగంగా సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ ఉత్తమ పోలీస్ స్టేషన్ గా ఎంపిక కావడం గుర్తించడం హర్షించదగ్గ విషయమని సీఐ నర్సింహా రాజు పత్రిక ప్రకటనలో




తెలిపారు.

ఈ సందర్భంగా బాలానగర్ సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ, తమ పనితీరును స్వయంగా తెలుసుకుని మెరుగుపరుచుకోవాలని అందుకు ప్రజల అభిప్రాయం తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్?ను ప్రవేశపెట్టినట్లు సీఐ పేర్కొన్నారు. రాష్ట్రంలో 9వ స్థానం సాధించినందుకు స్థానిక ప్రజలకు, సిబ్బందికి, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని, ఆధరణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘనత సాధించడంలో సైబరాబాద్ సీపీ, బాలానగర్ డీసీపీ, ఏడీసీపీ, ఏసీపీ, ఇతర ఉన్నత అధికారుల ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. దీనికి సంబంధించి ఈ నేల 17వ తేదీన డీజీపీ కార్యాలయంలో బహుమతి పురస్కారం ఉందని అన్నారు. పోలీసుల సేవలపై ప్రజల అభిప్రాయ సేకరణలో క్యూఆర్ కోడ్‌ను ప్రజలు స్కాన్ చేస్తే ఇంగ్లిషు, తెలుగులో పోలీసుల గురించి పలు ప్రశ్నలకు సమాధానాలు టైప్ చేసి పంపవచ్చు లేదా వాయిస్ ద్వారా అయినా సమాధానం ఇవ్వవచ్చు. ఈ ఫీడ్ బ్యాక్ ఆధారంగా పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడం ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా ఆయా పోలీస్ స్టేషన్ల పనితీరుపై ర్యాంకులు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ మే 8(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్ట యువజన నాయకులు మనోజ్ అక్క వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, ఆఫ్జల్, డివిజన్ అధ్యక్షులు గణేష్,రవీందర్, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు .



## శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి దర్శనానందం పొందిన బిజెపి నాయకులు

### కార్పొరేటర్ రావుల శేషగిరి చిన్న జేయర్ స్వామివారి ఆశీర్వాదాన్ని పొందారు

కుత్బుల్లాపూర్ మే 8(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ స్వగృహంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారు వేంచేసిన సందర్భంగా వారి చరకర పాద పద్మముల చెంత బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు.



## శరగడం నర్సింగ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి

కత్బుల్లాపూర్ మే 8 (వాయిస్ టుడే) : టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి శరగడం నర్సింగ రావు పుట్టినరోజు సందర్బంగా ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వదం తీసుకోవడం జరిగింది. అనంతరం హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు పాల్గొన్నారు .



## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు.. రథోత్సవం లో పాల్గొన్న మందుముల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ లో వాసవి మాత జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం చేపట్టిన కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప్పల్లోని రామాలయంలో వద్ద రథోత్సవం లో ఉప్పల్ ఆర్య వైశ్య సంఘం నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ రథోత్సవం ఉప్పల్ సాత్ స్వరూప్ నగర్ లోని కన్యకా పరమేశ్వరి దేవాలయం వరకు కొనసాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బిక్కుమాల రమేష్ గుప్త, బిక్కుమాల అశోక్ గుప్త, బిక్కుమాల సుధాకర్ గుప్త, బిక్కుమాల దయానంద్ గుప్త, బిక్కుమాల రవి గుప్త, బిక్కుమాల సంతోష్ గుప్తా, బిక్కుమాల జగన్ గుప్త, బిక్కుమాల సంతోష్ గుప్త , పాలడుగు సంతోష్, దాల్చా రాకేష్, రేణిగుంట కిరణ్, హరి గుప్త, నరేష్ గుప్త, ఉప్పు శంకర్ గుప్తా, శ్రావణ గుప్త, శ్రీకాంత్ గుప్త, మహేష్ గుప్త, మరియు ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మాజీ ఎంఎల్ఏ బండారి రాజిరెడ్డి మృతికి సంతాపం తెలిపిన మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- గురువారం ఉదయం మరణించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి మృతి ఉప్పల్ నియోజకవర్గానికి తీరని లోటని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.హబ్సిగూడ లోని ఆయన నివాసానికి వెళ్లి రాజిరెడ్డి పార్థీవ దేహంపై పూలమాల వేసి ఆయన నివాళులర్పించారు.



# జర్నలిస్టులకు టీడబ్ల్యూజేఎఫ్ అండగా ఉంటుంది... సంఘ బలోపేతానికి కృషి చేయండి





## :- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రాష్ట్రంలోని జర్నలిస్టులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి సభ్యత్వం పొందడం ద్వారా సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం సిద్దిపేటలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సూర్య దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సత్తు మహిపాల్ రెడ్డి తో పాటు వివిధ ప్రాంతాల సూర్య దినపత్రిక రిపోర్టర్లు, ఇతర జర్నలిస్టులు ఫెడరేషన్ చేరారు. వీరందరికి రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు ప్రభుత్వం మారినా సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని ధ్వజమెత్తారు. జర్నలిస్టులంతా ఏకమై రాబోయే రోజుల్లో సమస్యలపై బలమైన పోరాటం చేయడానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ లో చేరిన జర్నలిస్టులను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇన్ చార్జి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా టీడబ్ల్యూజేఎఫ్ బలంగా ఉందని, ఇతర జిల్లాలకు ధీటుగా సిద్దిపేట జిల్లాలో బలపడేందుకు సభ్యత్వం పెంచాలని కోరారు. ఈ నెలాఖరులో సభ్యత్వం పూర్తి చేసి జిల్లా మహాసభకు సిద్ధం కావాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు వరయోగుల మురళీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కుడితాడు బాపురావు, జిల్లా కార్యదర్శి మేకల ఎల్లయ్య, జర్నలిస్టులు కొమురయ్య, లింగం, రవి, ఐలేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి దేవస్థానం జయంతి మహోత్సవములు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కొండపైన జయంతి ఉత్సవాల్లో ముస్తాబయితున్న నరసింహ స్వామి దేవాలయం జయంతి ఉత్సవాలు శ్రీ పాత గుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయము. శ్రీ యోగానందన నరసింహ స్వామి వారి దేవాలయము దాగుంటపల్లి యందు నిర్వహించబడు శ్రీ స్వామివారి నీ దర్శించి స్మరించగలరు.



## లోటస్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీర్ల ఆయిలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని లోటస్ టెంపుల్ లో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సంధర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలఅనంతరం ఆశీర్వదించి ప్రసాదం అందజేసారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో గృహిణి అదృశ్యం



సికింద్రాబాద్, మే8(వాయిస్ టుడే ప్రతినిధి): భువనేశ్వర్ నుంచి సికింద్రాబాద్కు వచ్చిన ఓ గృహిణి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్లో అదృశ్యమైన సంఘటన బుదవారం చోటు చేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిస్సా మయూర్భంజ్ జిల్లా పాలపతి గ్రామానికి చెందిన ప్రైవేటు ఉద్యోగి జాదునాత్ ముర్మ్ తన భార్య మల్హోమని ముర్మ్(26)తో కలిసి నగరానికివచ్చేందుకు భువనేశ్వర్ రైల్వ స్టేషన్లో విశాఖ ఎక్స్ ప్రెస్లో బయలు దేరి ఈనెల 7న ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో దిగారు. అయితే జాదునాత్ ముర్మ్ తన భార్య మల్హోమని ముర్మ్ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ 5వ గేటు వద్ద కూర్చోబెట్టి టూత్పేస్ట్ తెచ్చేందుకు బయటకు వెళ్లాడు. పది నిముషాల్లో తిరిగి వచ్చి చూడగా, తన భార్య అక్కడ కనపించలేదు. దీంతో రైల్వేస్టేషన్ అంతా వెదికిన జాదునాథ్ ఆమె బంధువులకు ఫోన్ చేసి వాకబు చేశాడు. అయితే ఎక్కడా ఆమె ఆచూకి లభించకపోవడంతో ఆయన సికింద్రాబాద్ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. రైల్వే పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకిలభించిన వారు సికింద్రాబాద్ రైల్వే పోలీసులకు,అలాగే గాంధీనగర్, మార్కెట్, గోపాలపురం, ముషీరాబాద్, మహంకాళి, చికలగూడ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



## బీసీ బిల్లుకు కృషి చేసిన మంత్రిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన నేతలు

సికింద్రాబాద్, మే 08 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ కోసం పార్లమెంట్ లో తన ప్రాణాలను సైతం అడ్డుపెట్టి రాష్ట్ర ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించిన ఘనత రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కె దక్కుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జజుల శ్రీనివాస్, తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాల గొని బాల్ రాజ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్ లు అన్నారు. రాష్ట్రంలో మంత్రిగా ఉంటూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు గురువారం పొన్నం ప్రభాకర్ ను ఆయన కార్యాలయంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీ లో ప్రవేశపెట్టి అన్ని పార్టీల సంపూర్ణ మద్దతుతో ఆమోదం పొందిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా జన గణనతోపాటు కుల గణన చేసేలా చొరవ చూపిన ఘనత మంత్రి పొన్నం కు దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి,దుర్గయ్య గౌడ్,సింగం నాగేష్ గౌడ్,విక్రమ్ గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్ గౌడ్, శేఖర్,వేముల వెంకటేష్, మహిళ నాయకులు మణి మంజరి తదితరులు పాల్గొన్నారు.



## తెలుగును కచ్చితంగా అమలు చేయాలి

### తెలుగు ప్రాధాన్యత పెంచాలి...

సికింద్రాబాద్, మే 08 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో తెలుగు ప్రాధాన్యతను పెంచి రాష్ట్రంలోని సిబిఎస్ వంటి ఇతర అన్ని బోర్డులలో తెలుగును కచ్చితంగా అమలు చేయాలని తెలుగు భాష చైతన్య సమితి డిమాండ్ చేసింది. ప్రాథమిక పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులను నియమించి డిగ్రీ వరకు తెలుగును తప్పనిసరి సబ్జెక్టుగా చేస్తూ ప్రథమ భాషగా బోధించాలని కోరింది. గురువారం చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో తెలుగు భాషకు పట్టాభిషేకం పేరుతో తెలుగు భాష చైతన్య సమితి 12వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం, రచయిత నందిని సిద్ధారెడ్డి, ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు, ప్రొఫెసర్ కాసిం హాజరై మాట్లాడారు. సజీవంగా జీవిస్తున్న భాషకు విఘాతం కలిగిస్తే చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందన్నారు. అవసరం కోసం ఏ భాష నేర్చుకున్న తెలుగు మరవకూడదని సూచించారు. ప్రస్తుతం తెలుగు భాష ప్రమాదంలో ఉందని అందరం ఒక్కతాటిపై నిలబడి తెలుగు భాష కోసం పని చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ విషయంలో రాజకీయ నాయకులు వారి వారి పార్టీ మేనిఫెస్టోలో తెలుగు ప్రధాన అంశంగా ఉండాలని సూచించారు. అలానే రాష్ట్రంలోని అన్ని మేనేజ్మెంట్ లోని జూనియర్ డిగ్రీ కళాశాలలో కచ్చితంగా తెలుగు అధ్యాపకులు తెలుగు సెక్షన్ ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే అన్ని పరీక్షల్లో తెలుగుకు ప్రాధాన్యత ఇవ్వాలని, పరీక్షలు రాసే విద్యార్థులకు గ్రేస్ మార్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బడే సాబ్, రామకృష్ణ, చంద్రమౌళి, డాక్టర్ జయప్రకాష్, మల్లయ్య, నాలేశ్వరం శంకరం,బాలా చారి, జయ రాములు, మల్లికార్జున్, రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.




## ఉగ్రవాదం నిర్మూలనకు ప్రపంచ దేశాలు మద్దతు ఇవ్వాలి

### ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్...

సికింద్రాబాద్, మే 08 (వాయిస్ టుడే ప్రతినిధి)బీ ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి ప్రయత్నిస్తున్న భారతదేశానికి ప్రపంచ దేశాలు మద్దతు ఇవ్వాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు. సాయుధ దళాలకు సంఘీభావంగా ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమ్ ఆద్మీ పార్టీ ప్రదర్శన నిర్వహించింది. ఉగ్రవాదం అంతం కావాలి, పాకిస్తాన్ నశించాలి, భారత మాతకు జే అంటూ నినాదాలు చేశారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ పాకిస్తాన్ భూభాగంలో బహుళ ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసిన భారత త్రివిధ దళాల ధైర్యానికి ప్రతి ఒక్కరు సెల్యూట్ చేయాలని కోరారు. పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద కర్మాగారాలను అంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు మద్దతు తెలుపుతున్నామన్నారు. జాతీయ భద్రతపై ఎటువంటి రాజీ పడద్దని కేంద్ర ప్రభుత్వంతో రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జావిద్ షరీఫ్, లక్ష నాయుడు, సుధారాణి, అజిత్ బేగ్, షాబాజ్, సిద్ధార్థ్, ఎస్ ఎన్ రెడ్డి, రమ్య గౌడ్, విశాలి, లియాకత్ ఖాన్, రాకేష్ పాల్గొన్నారు.

## మీరు ప్రజల తో యుద్ధం చేస్తారా... అని సీఎం ప్రశ్నించడం విడ్డూరంగా ఉంది

### రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నాయకులు...

సికింద్రాబాద్, మే 08 (వాయిస్ టుడే ప్రతినిధి): మీరు ప్రజల తో యుద్ధం చేస్తారా అని ముఖ్యమంత్రి రేవంత రెడ్డి.. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ సమితి ని ప్రశ్నించడం విడ్డురం గా ఉందని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం, తెలంగాణా అధ్యక్షులు ఏ రాజేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి ఎం వి నర్సింగ రావు, ఆర్ధిక కార్యదర్శి బైరి నర్సయ్య ఒక పత్రికా ప్రకటనలో తమ విస్మయం వ్యక్తం చేశారు. మేం చేయబోయేది యుద్ధం కాదు, మీ ఎన్నికల ప్రణాళికలో మీరు ఇచ్చిన వాగ్దానాలను మీకు గుర్తు చెయ్యడం మాత్రమేనని, కరువు భత్యం పొందడం మాకు, న్యాయ పరమైన హక్కుఅని, అయిదేళ్ల కొకసారి పి ఆర్ సి వేయడం ఆనవాయితి. ఇటువంటి కనీస కోర్కెలను వ్యక్త పరచడం, మీరు పట్టించుకోక పోతే ధర్నా చెయ్యడం ద్వారా ప్రభుత్వానికి వీటిని చేరవేయడం ప్రజలపై యుద్ధం చెయ్యడం ఎలా అవుతుంది అని వారు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ధర్నా చెయ్యడం కూడా మీరు వాగ్దానం చేసిన ప్రజాస్వామ్య హక్కుల పునరుద్ధరణ అని ముఖ్యమంత్రి కి వారు గుర్తు చేశారు.

## ఆపరేషన్ సింధూర్ ను స్వాగతిస్తున్నాం...

### ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్




సికింద్రాబాద్, మే 08 (వాయిస్ టుడే ప్రతినిధి): పహల్గాంలో అమాయక పర్యాటకులను దారుణంగా కాల్చి చంపిన పాకిస్తాన్ ఉగ్రవాదులను హతమార్చిన భారత సైనికులను అభినందిస్తున్నానని దక్షిణాది జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. ఒక భారతీయుడిగా ఎంతో గర్విస్తున్నానని చెప్పారు. తార్నాకలోని తన కార్యాలయంలో బహుజన విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ వేల్పుల సంజయ్ తో కలిసి గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాద నిర్మూలనతో పాటు భవిష్యత్ లో భారత ప్రజలతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో భారత సైనికులు నిరూపించారని పేర్కొన్నారు. యుద్ధం ఆత్మరక్షణ కోసం అనివార్యమైనప్పుడు చేయక తప్పదని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం, రక్షణ దళాలకు దేశం మొత్తం మద్దతుగా నిలుస్తోందని చెప్పారు.

## రాజీవ్ యువశక్తికి సిబిల్ స్కోర్ నిబంధనను ఎత్తివేయాలి

### సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్



సికింద్రాబాద్, మే 08 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతకు ప్రభుత్వం ఇస్తున్న రాజీవ్ యువశక్తి సబ్సిడీ పథకానికి సిబిల్ స్కోర్ నిబంధన విధించడం అన్యాయమని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం అడ్డగుట్టలోని శ్రామిక భవనంలో సిపిఐ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కాంపల్లి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఒకవైపు యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సబ్సిడీ పథకాలను అర్హులైన వారికి వర్తింప చేస్తామని గొప్పలు చెప్తూ మరోవైపు సబ్సిడీ పథకానికి అనేక కొర్రీలు, షరతులు విధిస్తుందినీ విమర్శించారు. ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది యువత దరఖాస్తు చేసుకున్నారని ఇలాంటి తరుణంలో సివిల్ స్కోర్ లాంటి నిబంధనను పెట్టడం ద్వారా అనేక మంది యువత ఆశలపై నీళ్లు చల్లడమే అవుతుందన్నారు. ప్రభుత్వం పునరాలోచించి ఏలాంటి షరతులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్క యువతకు రాజీవ్ సబ్సిడీ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గౌరీ నాగరాజ్, కొండల్, గౌస్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




## ప్రొఫెసర్ సందీప్త బూర్గులకు ఉమెన్ ఇన్నోవేటర్ అవార్డు

సికింద్రాబాద్, మే 08 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ మైక్రో బయాలజీ విభాగం ప్రొఫెసర్ సందీప్త బూర్గుల ప్రతిష్టాత్మకమైన ఉమెన్ ఇన్నోవేటర్ అవార్డు సాధించారు. మలేషియాలోని మణిపాల్ యూనివర్సిటీ కాలేజ్ లో 'రీసెంట్ ఇన్నోవేషన్స్ ఇన్ బయోలాజికల్, కెమికల్ అండ్ క్లినికల్ సైన్సెస్' పై నిర్వహించిన రెండవ అంతర్జాతీయ సదస్సులో ఆమెకు ఈ అవార్డును ప్రధానం చేశారు. ప్రతి ఆరు మంది ఐసీయూ రోగులలో ఒకరికి వచ్చే ప్రమాదకరమైన 'సెప్సిస్' ను త్వరితగతిన, అతి తక్కువ ఖర్చుతో గుర్తించేందుకు రూపొందించిన 'ఏ గోల్డ్ నానో పార్టికల్' ఆధారిత పరీక్షను కనుగొనడంలో ఆమె పాత్రను గుర్తించి ఈ అవార్డును అందజేసినట్టు నిర్వాహకులు వివరించారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అధికారులు, అధ్యాపకులు అభినందించారు.

# నిరుద్యోగులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**పతకం అమలుకు సిబిల్ స్కోర్ నిబంధన తొలగించాలి...**

**ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి...**

**చెవిలో పూవు, చేతిలో చిప్పతో వినూత్న నిరసన...**




సికింద్రాబాద్, మే 0 8 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ ను కీలకం చేయడం సరికాదని, సిబిల్ స్కోర్ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. గురువారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ సత్య నారాయణ రెడ్డి భవన్ నుండి వై జంక్షన్ వరకు చెవిలో పూలు, చేతిలో చిప్ప పట్టుకుని వినూత్నంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పనకై రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరితేనే రాష్ట్రంలోని 16.25 లక్షల మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్నారని, ఆ తర్వాత ఈ పథకానికి కొత్తగా సీబిల్ స్కోర్ నిబంధన పెట్టి నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేస్తుందనీ అన్నారు. ఈ నిబంధన వల్ల లక్షల మంది యువత ఈ పథకానికి దూరమయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో ఏవైనా లోన్లు తీసుకుని కట్టని వారి అప్లికేషన్లు రిజెక్ట్ అయ్యే అవకాశం ఉందని, దరఖాస్తుదారుల లోన్ హిస్టరీ, సిబిల్ స్కోర్ వివరాలను బ్యాంకుల నుంచి సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందనీ, వాటి ఆధారంగా 40% దరఖాస్తులు రిజెక్ట్ అయ్యే అవకాశముందన్నారు. ఉపాధి లేకపోవడం వల్లనే యువత ప్రైవేట్ లోన్స్, బెట్టింగ్ ఇతర యాప్స్ ల రూపంలో అప్పులు తీసుకుంటున్నారనీ, ఇలాంటి వారికి సీబిల్ స్కోర్ తగ్గుతుందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సీబిల్ స్కోర్ ఆలోచన విధానాన్ని విరమించుకోవాలన్నారు. ఎటువంటి నిబంధనలు పెట్టకుండా అందరికి ఉపాధి కల్పన కు ఈ పథకం ద్వారా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరుద్యోగులపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఈ నిబంధనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మునాయిదాలో ఇచ్చిన నిరుద్యోగ భృతి అమలు హామీని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్మరించారని వారు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో నెర్లకంటి శ్రీకాంత్, టి. సత్య ప్రసాద్, షేక్ మహమూద్, మాజీద్ అలీ ఖాన్, హేమంత్, జానీ, వెంకట్,ఖాజా పాషా, సతీశ్ కుమార్,జగన్, చెట్టుకింది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జంట జలాశయాలను పరిశీలించిన అధికారుల బృందం




నార్సింగి: ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలను మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఆర్‌డీసీఎల్) ఎండీ ఈ.వి.నర్సింహారెడ్డి గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు. రిజర్వాయర్ల స్టోరేజీ సామర్థ్యం, ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లోలకు సంబంధించిన వివరాలను జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు. అనంతరం మూసీలోకి నీటి విడుదలకు సంబంధించిన సాంకేతిక అంశాలను నర్సింహారెడ్డి అధికారులతో చర్చించారు. ఎంఆర్‌డీసీఎల్ జాయింట్ ఎండీ గౌతమి, చీఫ్ ఇంజినీరు దత్తుపంత్, జలమండలి సూపరింటెండెంట్ ఇంజినీరు బ్రిజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మనీ లాండరింగ్ కేసులో నిందితురాలని బెదిరింపులు

**ప్రభుత్వ ఉద్యోగిని నుంచి రూ.84 లక్షల కాజేత**

నారాయణగూడ: మనీలాండరింగ్ కేసులో డిజిటల్ అరెస్టు చేశామని బెదిరించి సైబర్ చీటర్లు ప్రభుత్వ ఉద్యోగిని నుంచి రూ.84 లక్షలు కొట్టేశారు. బాధితురాలు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. నగరానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగినికి టెలిఫోన్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగినంటూ గుర్తు తెలియని వ్యక్తి వాట్సప్ కాల్ చేశాడు. మీరు ఉపయోగిస్తున్న చరవాణి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నట్లు ముంబయి సైబర్ పోలీసు ఠాణాలో కేసునమోదైందని.. మిమ్మల్ని డిజిటల్ అరెస్టు చేశామని బెదిరించాడు. ముందుగా మీరు ట్రాయ్‌ని సంప్రదించాలంటూ వారి (ట్రాయ్ నకిలీ అధికారుల)తో ఫోన్‌ను అనుసంధానం చేశాడు. పేరుమోసిన నరేష్‌గోయల్ మనీలాండరింగ్ కేసులో మీరు పాల్గొన్నట్లు తమవద్ద ఆధారాలున్నాయని పోలీసు అధికారిగా చెప్పుకొన్న వ్యక్తి హెచ్చరించాడు. ఇది జాతీయ భద్రతా చర్యల దృష్ట్యా కేసు దర్యాప్తు జరుగుతోందని.. ఎవరికీ చెప్పకూడదని భయపెట్టాడు. ఆ తర్వాత డిఫెన్స్ న్యాయవాదినంటూ లైన్‌లోకి వచ్చిన ఓ వ్యక్తి మీరు సుప్రీంకోర్టు ఎదుట హాజరు కావాల్సి ఉంటుందని చెప్పడంతో.. తన భర్త అనారోగ్యంతో ఉన్నారని, సాధ్యపడదని బాధితురాలు చెప్పారు. మీకు వర్చువల్‌గా పాల్గొనే అవకాశం కల్పిస్తామన్నాడు. ఆ తర్వాత తాత్కాలిక బెయిల్ ఆర్డర్ ఇప్పిస్తామని, అందుకు రూ.84 లక్షలు సుప్రీంకోర్టులో ష్యూరిటీ బాండ్ ఇవ్వాల్సి ఉంటుందని, కేసు పూర్తయ్యాక తిరిగి ఆ డబ్బు మీ ఖాతాలో జమవుతుందని నమ్మించాడు. దీంతో బాధితురాలు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బంగారం తనఖా పెట్టి వ్యక్తిగత రుణం తీసుకొని ఆ మోసగాళ్ల ఖాతాలకు నగదు బదిలీ చేసింది. ఆ తర్వాత మే 6న మీ కేసు మూసేశాం అనే సందేశాన్ని పంపించారు. కానీ ఆమె డిపాజిట్ డబ్బులు మాత్రం తిరిగి ఖాతాలోకి రాలేదు.



## టీహబ్, బీఎన్‌వీఐ ఒప్పందం పొడిగింపు

రాయదుర్గం: గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు, డీప్ టెక్ సాంకేతిక సంస్థలు, సామాజిక పరిష్కారాల అంకురాల అభివృద్ధి కోసం సంయుక్త కార్యక్రమాల రూపకల్పనకు రాయదుర్గం టీహబ్, జపాన్ వెంచర్ క్యాపిటల్, ఆవిష్కరణల సంస్థ బియాండ్ నెక్ట్స్ వెంచర్స్ ఇండియా(బీఎన్‌వీఐ) గతంలో చేసుకున్న అవగాహన ఒప్పందాన్ని పొడిగించుకున్నాయి. టీహబ్ సీఈఓ కవికృత్, బీఎన్‌వీఐ భాగస్వామి జయకృష్ణన్ టీహబ్‌లో ఒప్పంద పత్రాలను మరోమారు మార్చుకున్నారు. 2027 నవంబరు వరకు ఒప్పందం కొనసాగుతుందని ప్రతినిధులు వివరించారు. రెండు సంస్థలు సోషల్ ఇన్నోవేషన్ ప్రోగ్రాం, ఇండో జపాన్ ఇన్నోవేషన్ ప్రోగ్రాంలను నిర్వహిస్తాయి.

## ఉత్తమ ఎస్‌హెచ్‌వోగా బాలానగర్ సీఐ నర్సింహరాజు




బాలానగర్: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ ఎస్‌హెచ్‌వోగా బాలానగర్ ఠాణా సీఐ టి.నర్సింహరాజు ఎంపికయ్యారు. పౌరుల అభిప్రాయాలను క్యూఆర్ కోడ్ ద్వారా సేకరించి ఇందులో ఉత్తమంగా సేవలు అందిస్తున్న 10 ఠాణాల ఎస్‌హెచ్‌వోలను డీజీపీ కార్యాలయం అధికారులు ఎంపిక చేశారు. ఇందులో బాలానగర్ ఎస్‌హెచ్‌వో 9వ స్థానంలో నిలవగా.. నగరంలోని మూడు కమిషనరేట్ల పరిధిలో ఒకటి మాత్రమే కావడం గమనార్హం. ఈ నెల 17న డీజీపీ నుంచి రివార్డు, ప్రశంసాపత్రాన్ని సీఐ టి.నర్సింహరాజు అందుకోనున్నారు. ఆయన మాట్లాడుతూ..ఠాణాకు వచ్చిన పౌరులు, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడడంతోపాటు వారి సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపినందుకు ప్రజలిచ్చిన గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

# రెండు ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**అఖిల భారత ఐక్య రైతు సంఘం**




సికింద్రాబాద్, మే 08 (వాయిస్ టుడే ప్రతినిధి): కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన గ్యారెంటీ లను అమలు చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్ చేసింది. గురువారం ఏఐయుకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కచ్చుల రంగారెడ్డి అధ్యక్షతన అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో ఏఐయుకేఎస్ రాష్ట్రస్థాయి ప్రతినిధులు ఇందిరాపార్కు వద్ద గల ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య హాజరై మద్దతు తెలిపి మాట్లాడారు. రైతు పండించిన పంటలన్నింటికీ స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదనలకు అనుగుణంగా సమగ్ర పంటల ఖర్చు కనీస మద్దతు ధరలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధరల కోసం కేంద్రం చట్టం చేయాలని, కార్పొరేట్ అనుకూల జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని ఉపసంహరించాలని కోరారు. రైతన్న రుణాలన్నీ రద్దు చేయాలని వచ్చే ఖరీఫ్ సీజన్ కు రైతాంగానికి కౌలు రైతులతో సహా వడ్డీ లేని రుణాలు, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు సకాలంలో సరఫరా చేసి రైతులకు అండగా నిలబడాలని డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టం 2006 ను సమగ్రంగా అమలు చేయాలని, పోడు భూములను సాగు చేసుకుంటున్నా గిరిజన గిరిజన ఇతర పేదలందరికీ పోడు పట్టాలివ్వాలని కోరారు. అటవీ అధికారుల దాడులు ఆపాలని, అక్రమంగా సాగుదారుల పై పెట్టిన కేసులు ఎత్తివేయాలనీ డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లు 2022 ను ఉపసంహరించాలనీ కోరారు. వరుస అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతన్న లకు నష్టపరిహారం వెంటనే చెల్లించి ఆదుకోవాలన్నారు. పాలకుల తప్పుడు విధానాల వల్లే వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిందని విమర్శించారు. ఈ విధానాలను కేంద్ర ప్రభుత్వం మార్చుకొని రైతు అనుకూల విధానాలు అనుసరించకపోతే దేశానికే ఆహార భద్రత కొరత పడుతుందని హెచ్చరించారు. ఏఐయుకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పల ప్రభాకర్ మాట్లాడుతూ స్వామినాథన్ సిఫారసు ప్రకారం సమగ్ర ఖర్చుల పైన 50 శాతం లాభం కలిపి ధరలను నిర్ణయిస్తే రైతు ఆదాయాలు పెరుగుతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, రైతు ఆత్మహత్యలు ఆగుతాయన్నారు. కనీస మద్దతు ధరల చట్టం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి రాము, నందిరామయ్య, చిన్న చంద్రన్న, బిక్షమన్న, దేవరాం, సురేష్, యాదగిరి, ప్రభన్న తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వ దళిత రత్న అవార్డు పొందిన దర్గాయి హరిప్రసాద్

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవముల సందర్భంగా ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా దళిత సమస్యలపై అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లే విధంగా పనిచేస్తున్న అత్యుత్తమ వ్యక్తులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఇచ్చే దళిత రత్న అవార్డును ఈ సంవత్సరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు భువనగిరి పట్టణానికి చెందిన దర్గా హరి ప్రసాద్ కి గురువారం రోజు హైదరాబాదులోని సంక్షేమ భవన్ సాంఘిక సంక్షేమ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత దర్గాయి హరిప్రసాద్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంలో పని చేస్తూ దళిత సమస్యలపై గత రెండు దశాబ్దాలకు పైగా పోరాడుతున్న నన్ను గుర్తించి నాకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక దళిత రత్న అవార్డు అందజేసిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం కి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ కి, అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,నాయకులు పడిగెల ప్రదీప్, దాసరి మధు, తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం...

సికింద్రాబాద్, మే 08 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అలీ యావర్ జంగ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డిసేబులిటీస్ లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ పరిధిలోని ఈ కేంద్రం 2025–26 విద్యా సంవత్సరానికి గాను బీఏఎస్ఎల్పీ, బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (హెచ్ఐ), ఎంఎస్సీ (ఆడియాలజీ) కోర్సులతోపాటు డిప్లొమా స్థాయి కోర్సులను సైతం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కోర్సుల్లో చేరేందుకు వచ్చేనెల 8వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశాలను ప్రవేశ పరీక్షలో ప్రతిభ ఆధారంగా నిర్వహిస్తామని వివరించారు. ఇతర వివరాలకు www.ayjnishd.nic.inలో చూసుకోవాలని పేర్కొన్నారు.



## ప్రజా తిరంగ్ యాత్ర గోడ పత్రిక ఆవిష్కరణ

సికింద్రాబాద్, మే 08 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోరుతూ భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు జరుగు ప్రజాతిరంగ్ యాత్ర మే 26 న ప్రారంభమవుతుందని, దానికి సంబంధించిన గోడపత్రికను సామాజిక తెలంగాణ పార్టీ రాష్ట్ర వ్యవసాయ అధ్యక్షుడు ఆమనగంటి సైదులు ఆధ్వర్యంలో గురువారం రోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన అటు ప్రభుత్వ పక్షాన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోరుతూ జరిగే యాత్రకు ప్రజలు ప్రభుత్వం సహకరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని సమస్యలను తెలుసుకుంటూ ఉపాధి, విద్య, ఉద్యోగం, రాజ్యాధికారం దిశగా ప్రజలను చైతన్యం చేస్తూ యాత్ర ను భద్రాచలంలో ప్రారంభించి ఖమ్మం, సూర్యాపేట, జనగాం, భువనగిరి, ఘట్కేసర్, ఉప్పల్ రింగ్ రోడ్ హైదరాబాద్లో ముగుస్తుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాపాంట్ రాష్ట్ర కమిటీ సభ్యులు కడపంచి రాంబాబు, సినీ డైరెక్టర్ శ్రీపాద రామచంద్రరావు, మైనార్టీ నాయకులు ముస్తఫా పాల్గొన్నారు.



## సీఎం ఆర్ఎఫ్ చెక్కును అందజేసిన అరవింద్ కుమార్

సికింద్రాబాద్,మే 08 (వాయిస్ టుడే ప్రతినిధి): అనారోగ్యంతో బాధపడుతున్న సికింద్రాబాద్కు చెందిన భాగ్యరాజ్కు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరు అయిన రూ.60వేల చెక్కును రాష్ట్రయూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరవింద్కుమార్ గురువారం అందజేశారు. రాజ్య సభ సభ్యులు అనిల్కుమార్ యాదవ్ చొరవతో సీఎం ఆర్ఎఫ్ కింద ఈ నిధులుమంజూ రు అయ్యాయి. అనారోగ్యంతో బాధపడుతున్న తాను కాంగ్రెస్ నాయకులను సంప్రదించిన వెంటనే స్పందించి తనకు సీఎం ఆర్ఎఫ్ కింద వైద్య ఖర్చులు మంజూరు చేయించారని, అందుకు అనిల్ కుమార్ యాదవ్, అరవింద్ కుమార్లకు రుణపడి ఉంటానని ఆయనపేర్కొన్నారు.





# ఊరూరా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

## తెలంగాణ రాష్ట్రానికి ఎనలేని సేవలు చేసిన పొన్నం - ఎన్ఎస్ యుఐ నాయకులు ఎండి ఇమ్రాన్

జమ్మికుంట మే 8 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన రోజు సందర్భంగా జమ్మికుంట మండలంలోని బిజీగిరిశరీఫ్ దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు చేసి దర్గా లో చాదర్ లు సమర్పించడం జరిగింది మరియు దర్గా ఆవరణలో అల్పాహారం పంపిణీ చేసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేశారు.. అనంతరం ఇమ్రాన్ మాట్లాడుతూ ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో ఎన్ ఎస్ యు ఐ, అధ్యక్షుడిగా మొదలైన తన రాజకీయ జీవితం ఆ తర్వాత ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షుడిగా, ఆ తర్వాత రాష్ట్ర అధ్యక్షుడిగా మరియు జాతీయ ప్రధాన కార్యదర్శిగా,మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా ఆ తర్వాత కరీంనగర్ జిల్లా పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారని.అదే విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు బిసి ఫోరం అధ్యక్షుడిగా తరువాత తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సేవలు అందించారని.. ఆ తర్వాత 2023 లో జరిగిన ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారని.మరియు వారి సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ పొన్నం ప్రభాకర్ కు రాష్ట్ర రవాణాశాఖ మంత్రిగా మంత్రివర్గంలో అవకాశం ఇచ్చిందని ఎన్ ఎస్ యు ఐ నుండి మొదలైన పొన్నం ప్రభాకర్ ప్రస్థానం విద్యార్థి దశ నుండి విద్యార్థుల కోసం అనునిత్యం కొట్లాడి ఆనాటి దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి ని ఒప్పించి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ చేసిన ఘనత పొన్నం ప్రభాకర్ ది అని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్గా ఉన్నప్పుడు రైతుల పక్షాన కొట్లాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత పొన్నం ప్రభాకర్ ది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎన్ఎస్ యుఐ, జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్, మాజీ ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి అజ్మత్, హుజూరాబాద్ నాయకులు మహమ్మద్ జియఉల్ అలీ, అలీశరీఫ్, చరణ్, దినేష్, యశ్వంత్, సురేష్, మహేష్, అనిల్, రాజేష్, నరేందర్, శ్రావణ్, అమీర్, మణిశ్, సిద్ధు,నరేష్, మధు మరియు 20 మంది యువకులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పత్తి కృష్ణా రెడ్డి ఇల్లందకుంట దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు విద్యార్థి నాయకుడిగా,తెలంగాణ కోసం పార్లమెంట్ లో కొట్లాడిన వీరుడిగా,అసెంబ్లీలో కులగణన బిల్లు పెట్టి బిసిల గొంతుకగా,ప్రజల మనసు గెలుచుకున్న బహుజన ముద్దు బిడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కై పరితపిస్తున్న నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ ని శాలువాతో సన్మానం చేసి గజమాలతో సత్కరించడం జరిగింది. అలాగే శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం లడ్డు ఇవ్వడం జరిగింది. అధికారం లేనప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ని కాపాడటానికి విస్తృత పర్యటనలు, మండల స్థాయి వరకు కార్యక్రమాలు చేసిన నాయకులు పొన్నం ప్రభాకర్ అని,రాష్ట్ర సంక్షేమాభివృద్ధి లో రేవంత్ రెడ్డికి అండగా ఉండే నాయకులు పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో.. చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.



## తొమ్మిదో రోజు ఘనంగా భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ మహొత్సవములు.


వరంగల్ ( వాయిస్ టుడే ) మే 08 : చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ మహొత్సవాలు గురువారంతో తొమ్మిదో రోజుకు చేరాయి. అమ్మవారికి ఉదయం నాలుగు గంటలకు నిత్యన్నికం పూర్తి చేసి చతుస్థానార్చన జరిపిన తర్వాత అమ్మవారికి వసంతోత్సవం నిర్వహించారు. ఉదయం చతుర్నాత సేవ సాయంకాలం విమానక సేవ ( సర్వభూపాల వాహన సేవ )పై అమ్మవారిని ఊరేగించారు. అమ్మవారికి బలి ఉత్సవం జరిపిన పిమ్మట చతుర్నాత సేవ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు బాగా ఉభయ దాతలుగా తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం వారు వ్యవహరించారు. హైదరాబాద్ కు చెందిన ఆమంచి నాగపరిమళ- శ్రీనివాసరావు దంపతులు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కుమ్మరి కుల పెద్దలు అమ్మవారికి పట్టు వస్త్రాలు, పూలు, పండ్లు పూజా ద్రవ్యములు శిరస్సు మీద ధరించి మేల తాళాలతో వేద స్వస్తితో గుడిలోకి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. తదుపరి నారీమణులచే కుంకుమార్చన జరిపిన తర్వాత హెూమం జరిపారు సాయంకాల%శీ% విమాన సేవ కూడా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం వారు పూజా కార్యక్రమంలో నిర్వహించడమే కాకుండా 1500 మందికి మహానదాన నిర్వహించారు. కార్యక్రమంలో అమంచి రాజ్ ప్రదీప్ -అనసూయ, ఆమంచి కార్తీక్- రాజేశ్వరి, ధర్మరాజు నందన, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవునూరు రామ్మూర్తి, జిల్లా అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి, నాంపల్లి ప్రభాకర్, నాంపల్లి శ్రీనివాస్, ఇద్దగిరి రమేష్ మూర్తి, ఆవునూరి కుమారస్వామి, పాలడుగుల నాగరాజు, డాక్టర్ రాజగోపాల్, సముద్రాల వెంకన్న,బాయికాడి కుమారస్వామి, తదితరులతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన కుమ్మరి కుల బంధువులు పాల్గొన్నారు



## వైరా ఎసీపీగా సారంగపాణి రహీమ్ హైదరాబాద్ బదిలీ



టీజీపీఏలో పనిచేస్తున్న డీఎస్పీ శ్రీ ఎస్. శరంగపాణిని ఖమ్మం జిల్లాలోని వైరా ఎసీపీ కార్యాలయంలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అదే విధంగా వైరా (ఖమ్మం) ఎసీపీగా విధులు నిర్వహిస్తున్న శ్రీ ఎం.ఎ. రహీమ్ను హైదరాబాద్లోని డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. ఈ బదిలీలను పరిపాలనా అవసరాల నిమిత్తమే తీసుకున్నదిగా పేర్కొంటూ, సంబంధిత అధికారులకు వెంటనే అప్పగింతలు పూర్తిచేసి కొత్త పోస్టింగులకు హాజరుకావాలని ఆదేశించారు. అలాగే, నియామకమైన స్థలాల్లో రిపోర్ట్ చేసిన తేదీని తెలియజేయాలని కూడా పేర్కొన్నారు.



## గుండెపోటుతో సీనియర్ జర్నలిస్ట్ మృతి

వాయిస్ టుడే, కాజీపేట: మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వెంపటి శంకరయ్య హఠాత్తుగా మృతిచెందారు. ప్రజాపక్షం దినపత్రిక కు చెందిన శంకరయ్య గత 20సంవత్సరాలుగా కాజీపేటలో జర్నలిస్టుగా సేవలందిస్తున్న శంకరయ్య అందరితో తలలో నాలుకగా ఉండేవారు. కాజీపేట చౌరస్తాలో పాన్ షాపు నడిపిస్తూ జర్నలిస్టుగా సేవలందించేవారు. గురువారం ఉదయం చౌరస్తాలో పదిగంటల సమయంలో పన్ షాపు వద్ద ఉన్న శంకరయ్యకు ఒక్కసారిగా ఛాతినొప్పి రావడంతో ఇంటికి వెళ్లిన శంకరయ్య ఛాతినొప్పి తీవ్రం కావడంతో ఇంటి ముందు పడిపోయాడు. అది గమనించిన కుటుంబసభ్యులు వెళ్లి లేపేసరికి అప్పటికే మృతిచెందాడు. శంకరయ్య అకాల మృతిపట్ల కాజీపేట మీడియా పాయింట్ సభ్యులు కాజీపేట చౌరస్తాలో శంకరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించి మౌనం పాటించారు. అనంతరం మీడియా పాయింట్ సభ్యులు శంకరయ్య గృహానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలువేసి ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. శంకరయ్య మృతిపట్ల గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వారి సంతాపం తెలియజేశారు.



## మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూర్ ( వాయిస్ టుడే ) మే 08 : రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు ను పురస్కరించుకొని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి గురువారం హైదరాబాద్లోని అయన ఛాంబర్లో ప్రత్యేకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కి పుష్పగుచ్ఛం అందజేస్తూ, ఆయనకు దీర్ఘాయుష్షుతో కూడిన ఆరోగ్యవంతమైన, విజయవంతమైన జీవితాన్ని కావాలని ఆమె ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజల కోసం ఆయన చేస్తున్న సేవ అభినందనీయమని పేర్కొంటూ, ఆయన నాయకత్వం ప్రేరణగా నిలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు..

## డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి....

తొర్రూర్ మే 08 వాయిస్ టుడే :నేటి డయల్ యువర్ డి ఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తొర్రూర్ డిపో మేనేజర్ వి పద్మావతి కోరారు గురువారం ఆమె మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు స్థానిక డిపో మేనేజర్ ఫోన్లో అందుబాటులో ఉంటారని స్థానికులు డిపో పరిధిలోని ఆయా రూట్లలోని బస్సుల గురించి బస్టాండ్ లోని మౌలిక సదుపాయాల గురించి ఫోన్ ద్వారా తెలియజేయగలరని కోరారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని డిపో అభివృద్ధికి ప్రయాణికులు తమ విలువైన సలహాలు సూచనలు ఇచ్చి డిపో అభివృద్ధికి సహకరించగలరని కోరారు ఫోన్ నెంబర్ 9959 226053



## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 7: బోయిన్పల్లి పంచాయతీ కార్యాలయం ఆవరణ లో బుధవారం నిర్వహించిన నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. చక్రవర్తి కంటి దవాఖానా అద్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామస్తులకు ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కంటి చూపు మందగించిన వారికి తక్కువ ధరలకే కంటి అద్దాలను అందచేశారు. కార్యక్రమం లో వైద్యులు వినయ్ చక్రవర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## అనంతారంలో అంగరంగా వైభవంగా... శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర నాటక ప్రద్రర్శన..

ఇల్లంతకుంట మే 08: ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నాటక చరిత్ర బుధవారం నుండి గురువారం వరకు రెండు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ నాటకానికి గ్రామస్తులు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నాటక ప్రదర్శన ను విజయవంతం చేశారు.నాటకంలోని సన్నివేశాలు, కళాకారుల అద్భుతమైన నటన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. తర్వాత ఇలాంటి నాటకం చూడటం చాలా ఆనందంగా ఉందని ప్రేక్షకులు అన్నారు.ఈ నాటకాన్ని ఇంత అద్భుతంగా నిర్వహించిన నిర్వాహకులకు,సహకరించిన ప్రతి ఒక్కరికి,ప్రేక్షకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నాటక ప్రదర్శన అనంతరం గ్రామ పోచమ్మ తల్లికి గ్రామస్థులు పెద్ద ఎత్తున బోనాలను తీసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కళాకారుల నైపుణ్య ప్రదర్శన కు గ్రామస్థులతో పాటు మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ఇదే ఉత్తేజంతో ఉన్నత స్థాయిలో ప్రదర్శించి ప్రశంసలు పొందాలని గ్రామ ప్రముఖులు ఆకాంక్షించారు.



## కార్మికులతో నాకు అనుబంధం, అనుభవ సంబంధం కార్మికుల పక్షాన పోరాడుతా..

### మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, వాయిస్ టుడే: కార్మికులతో నాకు అనుబంధం, అనుభవపూర్వక సంబంధం ఉందని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హనుమకొండ జిల్లా ఎల్లాపూర్ లో జరిగిన కార్మిక దినోత్సవ వేడుకల్లో వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కార్మికుల కష్టసుఖాలు, హక్కులు కోసమే మే నెల మొత్తం కార్మిక మాసోత్సవం నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా ఎల్ పీ సీ కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు వినయ్ భాస్కర్ కార్మిక దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. కంపెనీ స్థాపన కోసం స్థానిక ప్రజలతో కలిసి కృషి చేయడం జరిగిందన్నారు. 1993 లో స్థాపించిన కంపెనీ కాలక్రమంలో కంపెనీ నష్టాల బాటలో నడిచిందని, 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మళ్ళీ కంపెనీ ని తెరిపించేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. కార్మికుల కోసం పని ప్రదేశాల్లో యాజమాన్యాలు అన్ని వసతులు కల్పించాలని కోరారు. తాను కార్మికుల పక్షాన పోరాడుతానని, కార్మికులు కూడా యాజమాన్యాలకు సహకరించాలని విజ్ఞప్తిచేశారు. న్యాయంగా కార్మికులకు దక్కాల్సిన హక్కుల కల్పనలో వారధిగా పని చేస్తానని, కార్మికుల డిమాండ్లను నెరవేర్చేందుకు యాజమాన్యం తో మాట్లాడుతానని వినయ్ భాస్కర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు వారి సమస్యలను తెలిపుతూ కాంట్రాక్ట్ కార్మికులు, కంపెనీ కార్మికులు అని కార్మికులను విభజించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ జీఎం గణేష్, ఇంచార్జ్ సిన్హా, కార్మిక సంఘాల నాయకులు నాయిని రవి, తిరుపతి, రమణా చారి, బిక్షపతి, సురేందర్, సదానందం, సాయిలు, వెంకటేశ్వర్లు, రమేష్ నాయకులు కోలెపాక రఘు, శ్రీధర్, కుమార్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



## కంప్యూటర్ ఆపరేటర్లు పనితీరు మెరుగుపర్చుకోవాలి

### నగర మేయర్ గుండు సుధారణి

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 08 : కంప్యూటర్ ఆపరేటర్లు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లతో నిర్వహించిన సమావేశంలో వారి పనితీరు, ఏమైనా సమస్యలు తదితర అంశాలపై మేయర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియాలోని అన్ని సెక్షన్లలో విధులు నిర్వర్తిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు ఎప్పటికపుడు కొత్త సాఫ్ట్వేర్, సాంకేతికతను అందిపుచ్చుకుని, దానికనుగుణంగా పనితనంలో ప్రతిభ కనబరచాలన్నారు. కంప్యూటర్ ఆపరేటర్కు ఏ సెక్షన్ కేటాయించిన ఆ సెక్షన్ విధులు అంకిత భావంతో నిర్వర్తించేలా సిద్ధంగా ఉండాలని మేయర్ సూచించారు. ఈ సమావేశంలో ఐటీ మేనేజర్ రమేష్, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాతపై చట్టపరమైన చర్యలు తీసుకోండి

**బిజెపి శ్రేణులతో కలిసి కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



కరీంనగర్, మే 08( వాయిస్ టుడే): దేశాన్ని , సైనికుల సాహసాన్ని కించపరుస్తూ "ఆపరేషన్ సింధూర్" ను ఎగతాళి చేసే విధంగా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి శ్రేణులతో కలిసిజిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడిలో 26 మందిని పొట్టన పెట్టుకున్న టెర్రరిస్టులకు గట్టిగా బుద్ధి చెప్పేందుకు భారత సైన్యం అత్యంత సాహసోపేతంగా ఆపరేషన్ సింధూర్ పేరిట దాయాది దేశంలోని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేస్తే, దానిని తప్పుబట్టేవిధంగా ప్రొఫెసర్ సుజాత వ్యవహరించడం దుర్మార్గమని, ఇది ముమ్మాటికి దేశద్రోహమే నన్నారు.

ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత సైన్యాన్ని అభినందిస్తూ కులమతాలకు అతీతంగా భారతీయులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తుంటే, అర్బన్ నక్సలైట్లు జీర్ణించుకోలేక సోషల్ మీడియాలో పిచ్చి పిచ్చి కామెంట్లు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర విద్యాకమిషన్ సభ్యురాలైన సుజాత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధి చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంతే కాకుండా తక్షణమే ఆమెను సస్పెండ్ చేసి, రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ,లేకుంటే భారత సైనిక శౌర్యపరాక్రమాలను కించపరిచేందుకు అర్బన్ నక్సలైట్లకు అనుమతిచ్చినట్టే అవుతుందని పేర్కొన్నారు.టెర్రరిస్టులు మారణాయుధాలతో మనపై దాడి చేస్తుంటే, ఇలాంటి అర్బన్ నక్సలైట్లు ఆయుధాలు వాడకుండానే అంతకన్నా ఎక్కువే దేశంపై, దేశ సమగ్రతపై దాడి చేస్తున్నారని , ఇలాంటి దేశద్రోహ చర్యలకు పాల్పడే అర్బన్ నక్సలైట్లను కాంగ్రెస్ పార్టీ దూరం పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలే కాంగ్రెస్ పార్టీని దూరం పెట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ వార్త విని పహల్గాం ఉగ్రదాడి బాధిత కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేసే దిశగా భారత సైన్యం చేపట్టే ప్రతి చర్యకు ప్రజలు అండగా నిలవాల్సిన సమయంలో, సైనికుల మనోస్థైర్యం దెబ్బతినేలా వ్యవహరించడం ఎంత మాత్రం క్షమార్హం కాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు ,మాజీ డిప్యూటీ మేయర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు,మాజీ ఎంపీపీ వాసాల రమేష్,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్, లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ కొలిపాక చంద్రమౌళి,నాయకులు లడ్డు ముందడ, కొండల్ రెడ్డి పాల్గొన్నారు.



## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు



జమ్మికుంట మే 8 (వాయిస్ టుడే): రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 58వ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇల్లందకుంట టెంపుల్ మాజీ చైర్మన్ దేశిని కోటి, ఆధ్వర్యంలో కేక్ కట్ కట్ చేసి జమ్మికుంట బొమ్మల గుడి శివాలయంలో పొన్నం ప్రభాకర్ గౌడ్ పేరుతో ప్రత్యేక పూజలు చేయించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా దేశిని కోటి, మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ అన్న ఎన్ ఎస్ యు ఐ నాయకుడి నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగాడని కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్లో ప్రాణాలకు తెగించి కొట్లాడిన గొప్ప నాయకుడని నాడు ఆంధ్ర నాయకులు పెప్పర్స్ స్ప్రే దాడి చేసినా కూడా తెలంగాణ రాష్ట్ర కోసం తెలంగాణ ఎంపీల అందరిని ఒక తాటిపై తీసుకొచ్చి సోనియా గాంధీని మరియు ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ ను మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు ప్రభాకర్ అని, ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గా ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని ఉద్యోగులకు విద్యార్థులకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రిని మెప్పించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి ఢిల్లీలో ధర్నా చేసి బీసీ రిజర్వేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నాడని పొన్నం ప్రభాకర్ గౌడ్, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎప్పుడూ చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి రాజేశ్వరరావు, సుంకరి రమేష్, సాయిని రవి, జమ్మికుంట మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న,.మారెపల్లి బిక్షపతి, ఎలగందుల శ్వేత, శ్రీహరి .పిట్టల శ్వేత రమేష్. పొనగంటి సారంగం. దిడ్డి రామ్మోహన్. కుదాడి రాజన్న. గుల్లి పూలమ్మ మొగిలి. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, కాంగ్రెస్ నాయకులు పూదరి శివ, మర్రి రాంరెడ్డి, పంజాల అజయ్,ముద్దమల్ల రవి, పోతుల శ్రీనివాస్, అశోక్, రాజ్ కుమార్, శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు పర్లపెల్లి నాగరాజు, సజ్జాద్ మొహమ్మద్, పాతకాల రమేష్, రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీ పాఠశాల భవన నిర్మాణం పనులకు భూమిపూజ

మానకొండుర్, మే 08(వాయిస్ టుడే): మానకొండూర్ మండలం శ్రీనివాస్ నగర్ లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల భవన నిర్మాణ పనులకు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. భవ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధి జనార్ధన్ రావు , మండల విద్యాధికారి మధుసూదనాచారి, స్కూల్ ప్రిన్సిపాల్ స్వప్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు పిట్టల సతీష్, రామానుజం, రామిడి తిరుపతి, బండి మల్లేశం, ఎన్.బాబురావు, మాతంగి సహదేవ్, మహేందర్, కోంద్ర సురేష్, ఇర్ఫాన్, మడుపు ప్రేమ్ కుమార్, సాయిరి దేవయ్య, కనకం కుమార్, చిరంజీవి,రాకేష్ పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్, మే 08(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక మంచిర్యాల చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి మజ్జిగ పాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బానోతు శ్రవణ్ నాయక్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్న రాజ మల్లయ్య ఎస్సీ సెల్ కన్వీనర్లు జీడి రమేష్, జుంజుపల్లి వివేక్ కాంగ్రెస్ నాయకులు కాడె శంకర్,దండి రవీందర్, మేడి అంజయ్య, అస్తపురం రమేష్, గాలి అనిల్, పెద్దిగారి తిరుపతి, కొట్టే ప్రభాకర్, షబానా హనీఫ్, కీర్తి కుమార్ పాల్గొన్నారు



## గంగుల కమలాకర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన నాయకులు

కరీంనగర్ రూరల్, మే 08(వాయిస్ టుడే): గంగుల కమలాకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చేట్టిపెల్లి నరేందర్ ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్ప సైటులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కరీంనగర్ నగరాన్ని అభివృద్ధి పరిచిన అభివృద్ధి ప్రదాత గంగుల కమలాకర్ గారిని నిరుపేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ ప్రజా సంక్షేమమే అభివృద్ధిగా ప్రజల సమస్యల పరిష్కరిస్తూ ప్రజల గుండెల్లో నిలిచిపోయిన నాయకుడు గంగుల కమలాకర్ అని కొనియాడారు. కరీంనగర్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధి పథంలో ముందించిన నాయకుడని వారు చేసిన సేవలు చేస్తున్న పనులు కరీంనగర్ నియోజకవర్గం మర్చిపోలేని అన్నారు .వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అవరోధించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, యువజన విభాగం మండల అధ్యక్షులు గుర్రాల ప్రకాష్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రేణిగుంట రాజు, మైనార్టీ విభాగం అధ్యక్షుల చాంద్ పాషా, మహిళా విభాగం మండల నాయకురాలు స్వప్న,వరలక్ష్మి, లత బిఆర్ ఎస్ నాయకులు రవీందర్ కనక చారి సలీం వాజీత్ పంతులు సూర్యనారాయణ, శశి, ఆకాష్ రెడ్డి, మహేష్, చంద్రయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు నమ్మకంగా ఉండాలి

**పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన ఇందుర్తి గర్భిణి శిరీష**

**వైద్య బృందాన్ని అభినందిస్తున్న మండల ప్రజలు**



చిగురుమామిడి మే 8 (వాయిస్ టుడే): మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన అందే శిరీష అనే గర్భిణీ చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఉదయం 6గంటలకు పురిటి నొప్పులతో 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి వచ్చిన శిరీషకు డాక్టర్ ప్రిసిల్ల మరియు వైద్య సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి సాధారణ కాన్పు చేశారు. ఈ కాన్పులో పండంటి మగ బిడ్డకు జన్మనివ్వగా బాబు మూడున్నర కిలోలు ఉన్నాడని, తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని డాక్టర్ తెలిపారు. విజయవంతంగా డెలివరీ చేసిన వైద్యులను మండల ప్రజలు అభినందిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు ఎప్పుడూ నమ్మకంగా ఉండాలని, ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉంటే ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించే అవసరం రాదని మండల ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోష్, సూపర్వైజర్ చంద్రకళ, స్టాఫ్ నర్స్ దీపిక, ఏఎన్ఎం కవిత, ఆశ వర్కర్ లక్ష్మి, స్టాఫ్ నర్స్ సునీతలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష రాసిన ప్రతి విద్యార్థి యుడిస్ పోర్టల్ నందు నమోదు అవ్వాల్సిందే

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే8: ఇంటర్మీడియట్ పరీక్ష రాసిన ప్రతి విద్యార్థి యుడిస్ హెూటల్ నందు కచ్చితంగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం ఐడి ఓసి కార్యాలయం సమావేశం మందిరం నందు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం లో బాలికల కంటే బాలురు వెనుకబడి ఉండటానికి గల కారణాలను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ లో కూడా డిజిటల్ ఎడ్యుకేషన్ ఫేషియల్ అటెండెన్స్ ప్రవేశ పెట్టేలా చూడాలన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలలో అతిపెద్ద మైదానాలు ఉన్నప్పటికీ ఇంకుడు గుంతల నిర్మాణం జరగడం లేదని, వెంటనే అన్ని కళాశాలల్లో ఎకరాకి ఐదు ఇంకుడు గుంతలు లు నిర్మించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ కళాశాలలో పరీక్షకు హాజరైన సంఖ్యకు, యు డిష్ నందు నమోదు కు చాలా తేడాలు ఉన్నాయని, అట్టి కళాశాల ప్రిన్సిపాల్ లను పిలిపించి జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అందరూ ఇక్కడే విద్యార్థులందరినీ యుడైస్ ప్లస్ పోర్టల్ లో నమోదు చేసేలా చూడాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన , జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి కోఆర్డినేటర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## పాకిస్తాన్ జాతీయులను బహిష్కరించడానికి తక్షణం చర్యలు చేపట్టండి

**మదర్సాలల్లో నివసించేవారిపై వివరాలు సేకరించాలి**

**తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరచారి.**

తిమ్మాపూర్, మే 08(వాయిస్ టుడే): పహల్గం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు పాకిస్తాన్ జాతీయులను బహిష్కరించడానికి తక్షణం చేపట్టాలని ,ఆ దిశగా జాబితా చేసి వారిపై చర్యలు తీసుకోవాలని , అలాగే తిమ్మాపూర్ మండలం లోని వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి మదర్సాలాల్లో నివసించే ఇతర రాష్టాలకు చెందిన వారి యొక్క పూర్తి వివరాల ను సేకరించేలా చర్యలు తీసుకోవాలని తిమ్మాపూర్ మండ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరచారి తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతపత్రం సమర్పించారు.బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తలు తహసీల్దార్ ను కలిసారు. ఇటీవల కాశ్మీర్ లోని పహల్గం జరిగిన ఉగ్రవాదుల దాడుల తర్వాత కేంద్ర ప్రభుత్వం ఉగ్ర మూకలను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ పై అనేక చర్యలు చేపట్టిందన్నారు. అలాగే దేశంలో ఉన్న పాకిస్తానీలను గడువులోగా వెళ్ళిపోవాలని తెలియజేసిన కొంతమంది ఇక్కడే నివసిస్తున్నారని తెలిపారు. అలాంటి వారందరినీ గుర్తించి , జాబితా చేసి తక్షణం దేశం నుండి పంపించడానికి చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని పేర్కొన్నారు. ఆ దిశగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో, మండలాల్లో, గ్రామాల్లో అక్రమంగా నివసిస్తున్న వారిని గుర్తించి పంపించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మదర్సాలలో వందల మంది నివాసం ఉంటున్నట్లు ఇంటలిజెన్స్ నివేదిక ఉన్న నేపథ్యం లో కరీంనగర్ కు దగ్గరగా హైవే కు ఆనుకొని ఉన్నటువంటి మండలం అయినందున అనుమానితుల కదలికలపై నిఘా ఉంచేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు వినతిపత్రంలో కోరారు. వివిధ గ్రామాల్లో గత ఇరవై ఏళ్ల క్రితం నుండి ఏర్పాటు చేసిన మదరసాల లో నివసించే తెలంగాణే తరుల వివరాలను సేకరించాలని కోరారు.భారత ప్రభుత్వం తో పాటుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా గుర్తింపు లేకుండా నివసించే తెలంగాణేతరులను వెంటనే వారి ప్రాంతాలకు పంపించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించిన క్రమంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు.అనంతరం నూతనంగా తిమ్మాపూర్ భాద్యతలు తీసుకున్న తహసీల్దార్ ను శాలువాతో సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, మల్లారెడ్డి,వేల్పుల ఓదయ్య,దుర్గుంటి శేఖర్ రెడ్డి, శాబోలు గణేష్,వేల్పుల అరవింద్ పాల్గొన్నారు.

# మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు

**ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల, పొంగులేటి**





ఖమ్మం , మే – 08 ( వాయిస్ టుడే ) : మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డిప్యూటీ సీఎం ఖమ్మం అర్బన్ రఘునాథపాలెం మండలంలో 130 కోట్ల ఖర్చుతో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన సముదాయ నిర్మాణ పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ వైద్య కళాశాలకు శంకుస్థాపన జరగడం చాలా శుభ పరిణామమని, దీంతో మెడికల్ కాలేజ్ కు అనుసంధానంగా సూపర్ స్పెషాలిటీ వైద్యం ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. వైద్య కళాశాల నిర్మాణానికి అవసరమైన భూమి, నిధుల సేకరణలో జిల్లా మంత్రులు కీలక పాత్ర పోషించారని డిప్యూటీ సీఎం తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో నూతనంగా 8 కొత్త వైద్య కళాశాలలు మంజూరు చేసుకొని అవసరమైన భవనాలను నిర్మిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయాం కంటే అధికంగా ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు సంవత్సరానికి సరాసరి వైద్యంపై 5 వేల 959 కోట్లు ఖర్చు చేస్తే, 2024-25 ఒక్క సంవత్సరం లోనే ప్రజా ప్రభుత్వం 11 వేల 482 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు తెలిపారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 5 లక్షల రూపాయల నుంచి తమ ప్రభుత్వం పది లక్షలకు పెంచిందని, దీంతో 90 లక్షల కుటుంబాలకు లబ్ధి కలిగిందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వైద్య కళాశాల ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వైద్యంతో పాటు విద్యకు ప్రాధాన్యత కల్పించిందని, డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 58 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను మొదటి దఫా మంజూరు చేసి 11 వేల 600 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.

22 వేల 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. రైతులకు రుణమాఫీ క్రింద 22 వేల కోట్ల రూపాయలు అందించామని, రైతు భరోసా క్రింద ఎకరానికి అందించే సహాయం 12 వేలకు పెంచామని, 12 వేల 500 కోట్లతో వ్యవసాయదారుల 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని, మహిళలకు ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు పూర్తి చేస్తున్నామని అన్నారు. సంక్షేమంతో పాటు ఖమ్మం జిల్లా ప్రజలకు సాగునీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తున్నామని, 100 కోట్లు ఖర్చు చేసి రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించి నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 57 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, మరో 30 వేల ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని, 9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు.

గిరిజన కుటుంబాలకు 12 వేల 500 కోట్లతో ఇందిరా గిరిజన వికాసం పథకం క్రింద ఆర్వోఎఫ్ఆర్ పట్టాలకు సోలార్ పంప్ సెట్లు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లను అందిస్తున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ, దుబారా ఖర్చులు చేయకుండా ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నామని, ఉద్యోగస్తుల అవసరాలను కూడా ప్రభుత్వం భవిష్యత్తులో తీరుస్తుందని డిప్యూటి సీఎం తెలిపారు.

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, వైద్య రంగంలో ప్రాథమిక వైద్యం చాలా అవసరమని, ఎక్కడైనా అవసరం ఉంటే మంజూరు చేస్తున్నామని, ఖమ్మం జిల్లాలో కూడా 6 పి.హెచ్.సి. లను మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్, ఖమ్మం, కరీంనగర్ వైద్యపరంగా ప్రజలు హైదరాబాద్ పై ఆధార పడకుండా ఇక్కడనే సూపర్ స్పెషాలిటీ సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రపంచ బ్యాంకు మంజూరు చేసిన 4 వేల 100 కోట్ల నిధుల నుంచి రీజనల్ క్యాన్సర్ సెంటర్ 37 కోట్లతో వరంగల్ కు, ఆర్గన్ రిట్రీవల్ సెంటర్ ఖమ్మం జిల్లాలకు మంజూరు చేయబోతున్నామని అన్నారు. ఎన్.సి.డి. రోగుల సంఖ్య రోజు, రోజుకు పెరుగుతోందని, దీనిని అరికట్టేందుకు ప్రతి జిల్లాకు మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఖమ్మం ప్రాంతంలో వ్యాస్కులర్ యాక్సిస్ సెంటర్ ఏర్పాటు నిర్ణయం తీసుకుందని అన్నారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైం ను 18 నుంచి 14 నిమిషాలకు తగ్గించేందుకు నూతనంగా 213 అంబులెన్స్ ప్రారంభించామని, దీనిని 11 నిమిషాల తగ్గించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

ప్రత్యేకంగా ఆదివాసి మండలాల్లో 2 అంబులెన్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఖమ్మంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మిడ్ వైఫరీ కోర్సులు అందించేందుకు కృషి చేస్తామని, వీటి ద్వారా సి సెక్షన్ డెలివరి తగ్గుతాయని అన్నారు.

పేదల వైద్యం, విద్య పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. జీవితంలో సడన్ గా వచ్చే వైద్య ఖర్చుల నుంచి సామాన్యులకు విముక్తి కలిగించేందుకు వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న జనరల్ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నామని, అవసరమైన మేర మానవ వనరులు, పరికరాలు అందుబాటులో ఉంచామని అన్నారు.

రాష్ట్రంలో జాతీయ, స్టేట్ రహదారులపై సుమారు 90 ట్రామా సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామని, బ్లాక్ స్పాట్ లో వద్ద ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత వైద్య శాఖలో సుమారు 8 వేల పోస్టులను భర్తీ చేశామని అన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, శాసన సభ వంటి అనేక కారణాల వల్ల వైద్య కళాశాల శంకుస్థాపన ఆలస్యమైందని, నేడు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా జరగడం సంతోషకరమని అన్నారు. మానవ వనరుల అభివృద్ధి రంగాలైన విద్యా, వైద్యానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా మన యువతను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఎన్ని కోట్లు ఖర్చు జరిగిన మానవ వనరుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు, అనుబంధంగా నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు అవుతున్నాయని, ఖమ్మం జిల్లాలో కూడా నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు.

ఖమ్మం జిల్లా ఆసుపత్రి మరింత విస్తరించాలని, అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చాలని అన్నారు. అమరావతి నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కన వైద్య కళాశాల వస్తుందని, సంవత్సర కాలంలో దీని నిర్మాణ పనులు పూర్తిచేసి తరగతులు ఇక్కడినుంచి ప్రారంభిస్తామని తెలిపారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం నగరానికి మణిహారంగా ఉండే రింగ్ రోడ్డు పక్కన వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నామని, చిన్న, చిన్న ఇబ్బందులు ఉన్నా స్థల సేకరణ చేసి వైద్య కళాశాల నిర్మాణం చేపట్టామని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ వైద్యం, విద్య రంగంలో ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెట్టిన 1000 కోట్ల పెండింగ్ బకాయిలను చెల్లిస్తూ వైద్య శాఖలో నూతన ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు వంటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పేద రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఇక్కడ సేకరించిన భూములకు ప్రత్యామ్నాయంగా మరో చోట భూ కేటాయింపులు చేశామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డా. నరేంద్ర కుమార్, టిజి ఎంఐడిసి ఎండి ఫణి%శీ%దర్ రెడ్డి, ఖమ్మం నగర మేయర్ నీరజ, డిసిసిబి చైర్మన్ వెంకటేశ్వర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## సిపిఎం ఆధ్వర్యంలో ఎం.పీ.డీ.వో. కార్యాలయం ముట్టడి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే8: ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో రాజకీయ జోక్యాన్ని నివారించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని,స్థానిక సమస్యలను పరిష్కరించాలని బండ్రిగుండ లో జరిగిన ఉపాధి హామీ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టి డబ్బులు రికవరీ చేయాలని మండలంలో ఉన్న వలస ఆదివాసీలకు పోడు భూములకు పట్టా లుఇవ్వాలని ఆదివాసీలకు కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలనికోరుతూ నేడు పాల్వంచ రూరల్ మండలంలో వందలాది మంది పేదలు ఎం.పీ.డీ.వో కార్యాలయం ముట్టడించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రసంగించారు ఈ కార్యక్రమంలోరాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన వెంకటేశ్వర్లు పార్టీ మండల కార్యదర్శి పాకాల వెంకట్రావు మండల కమిటీ సభ్యులు సర్ప నరేందర్ పాయం నరసింహారావు బుక్య లాలు కంట శ్రీను కంటే రాందాస్ పద్దం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు



## రజక సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలికి ఘన సన్మానం

హుజూర్నగర్ మే 8 ( వాయిస్ టుడే ప్రతినిధి): సూర్యాపేట జిల్లా రజక సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నూతనంగా నియమితులైన గూడెపు దీప కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని బీసీ భవన్లో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ, పట్టణ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు, బొడ్డు గోవింద్ గార్లు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన జనాభా ప్రాతిపదికన నేటికి బీసీలకు సరైన అవకాశాలు రాక అనేక ఇబ్బందులు గురవుతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని, పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టాలని అప్పుడే బీసీలు ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుతారని అన్నారు. కులగణన చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, ఓరుగంటి మధు శెట్టి శ్రీనివాస్, క్రాంతి, గూడెపు బాలు, కర్నే కృష్ణ, పారేపల్లి నరసింహారావు, తంగేళ్లపల్లి చారి, కాల్వ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పమ్మిలో టీచర్ ఉద్యోగం పొందిన జానకి కృతజ్ఞత సభ

**తల్లిదండ్రుల సహాయం,భర్త ప్రోత్సాహంనికి రుణపడి ఉంటా**

**సహకరించిన సమాజానికి కృతజ్ఞతలు తెలిపిన జానకి**

**సన్మానించిన మేధావులు**




ముదిగొండ మండలం మే 8 వాయిస్ టుడే : చదువుతో సమాజంలో ఉన్నత విలువలు టీచర్ ఉద్యోగం సాధించిన జానకి కృతజ్ఞత సభలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ,పగిడికత్తుల ఈదయ్య మాదిగ చదువుతోనే సమాజంలో ఉన్నత విలువలు,గౌరవం దక్కుతాయని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు,రాష్ట్ర నాయకులు పగిడికత్తుల ఈదయ్య మాదిగ అన్నారు మండల పరిధిలో పమ్మి గ్రామానికి చెందిన రాయబారపు జానకి టీచర్ ఉద్యోగం సాధించిన సందర్భంగా గ్రామంలో రాయబారపు రామ్ కుమార్ నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు చదువుతోనే జీవితానికి సార్థకత చేకూరిదన్నారు ఎస్సీ వర్గీకరణ సాధించడంలో మందకృష్ణ మాదిగ సఫలం అవ్వడంతో ప్రపంచ దేశాలు ఆయన వైపు చూస్తున్నాయన్నారు మంద కృష్ణమాదిగ చేపట్టిన మూడు దశాబ్దాల ఉద్యమ పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ జరిగిందన్నారు ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో టీచర్ ఉద్యోగం సాధించిన రాయబారపు జానకిని వారు అభినందించారు జానకి భర్త రాము సహకారంతోనే ఉద్యోగం సాధించడం గొప్ప విషయమన్నారు ఉద్యోగం సాధించడానికి కష్టపడిన జానకి,వృత్తిలో అంకితభావంతో పాఠశాలలో పిల్లలకు శ్రద్ధగా పాఠ్యాంశాలను బోధించి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా రాణించాలన్నారు జీవితంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్న రాము జానకి దంపతులు,చదువుతోపాటు జీవితంలో పాస్ అయ్యారన్నారు రాము జానకి దంపతులు మరింత ఉన్నత స్థితికి ఎదిగి సమాజానికి ఉపయోగపడాలని వంగూరి ఆనందరావు,పగిడికత్తుల ఈదయ్య మాదిగలు ఆకాంక్షించారు.అనంతరం రాము జానకి దంపతులు ఎమ్మార్పీఎస్ జాతీయ,రాష్ట్ర నాయకులు వంగూరి ఆనందరావు,పగిడికత్తుల ఈదయ్య మాదిగలను శాలువతో ఘనంగా సత్కరించారు.రాము జానకి దంపతులను గ్రామానికి చెందిన పలువురు శాలువతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ టీఎస్ కళ్యాణ్,జానపద కళాకారులు పమ్మి రవిబాబు,జర్నలిస్టులు ఆవుల రామారావు,చిర్ర రవి,ఆర్ నాగబాబు,గ్రామ మాజీ సర్పంచ్ కొండమీద సువార్తరఘుపతి, అంబేద్కరిస్టులు నారపొంగు కిరణ్,ఎల్ వెంకటేశ్వర్లు,అడపా నాగేంద్రబాబు,ప్రకృతి వైద్యులు పిసి వీరస్వామి, గ్రామస్తులు, జానకి కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

**ప్రజారోగ్యంపై సర్కార్ ప్రత్యేక దృష్టి**

**114 మందికి 30.54 లక్షలు మంజూరు**

**చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



మానకొండుర్, మే08(వాయిస్ టుడే): ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అందించే సాయం పేదల పాలిట వరమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో తిమ్మాపూర్ మండలానికి చెందిన చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం వారి అవసరాలను తీర్చగలుగుతుందన్నారు ప్రజల ఆరోగ్య అవసరాల కోసమే సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందించడం జరుగుతున్నదన్నారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. 14వ విడత కింద తిమ్మాపూర్ మండలానికి చెందిన 54 మందికి 14 లక్షల 91 వేల 500 రూపాయలు మంజూరైనట్టు ఆయన వివరించారు.

మానకొండూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయన వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎప్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వపరంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ ఆస్పత్తుల్లోనే కాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ మందులు అందుబాటులో ఉంచుతోందన్నారు. అలాగే వాటిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో మెరుగైన వైద్య సేవలను ఉచితంగా అందిస్తుండగా, మరో వైపు వివిధ ఆస్పత్రుల్లో చేరి చికిత్స పొందిన పేదలకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. నిరుపేదలకు ఆ సాయం వారికి ఎంతగానో మేలు చేస్తుందన్నారు.ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. 14వ విడత కింద మానకొండూర్ మండలానికి చెందిన 60 మందికి 15లక్షల 63వేల 500 రూపాయలు మంజూరైనట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి, తహసీల్దార్ విజయ్ కుమార్, ఆర్ఐ ప్రీతి, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ ఆర్.తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర శ్రీకాంత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం,రామిడి తిరుపతి, ఎన్.బాబురావు, మాతంగి సహదేవ్, మహేందర్, కోంద్ర సురేష్,ఎం ఇర్ఫాన్, సాయిరి దేవయ్య, గొల్లెన కొమురయ్య, అంజయ్య, మడుపు ప్రేమ్ కుమార్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, గంకిడి లక్ష్మారెడ్డి, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతి రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, కాల్వ మల్లేశం, తమ్మనవేణి రమేశ్ యాదవ్, ఎస్ కొండల్ రావు, బుధారపు శ్రీనివాస్, పోలు రమేశ్, రాము, రాములు యాదవ్, తిరుపతిరెడ్డి, మాచర్ల అంజయ్య, అలువాల కుమార్, పోతుగంటి శ్రీనివాస్, తొర్తి అరవింద్ పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**ఆలయం ముందు కేక్ కట్ చేసిన మంత్రి..**

**భారత సైన్యానికి మద్దతు తెలుపుతూ అభినందనలు..**

**ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పిలుపు..**



చిగురుమామిడి, మే 8 (వాయిస్ టుడే): మండలంలోని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజలు మంత్రి పొన్నంకు ఆలయం వద్ద ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయం ముందు కార్యకర్తల సందడి మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేలా తనకు స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు చెప్పారు. దేశ సరిహద్దుల్లో జరుగుతున్న పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు ఎక్కడ కూడా తగ్గకుండా భారత సైన్యం అంతర్గతంగా రక్షించుకుంటూ, సరిహద్దులను కాపాడుకుంటూ, ఎదుటివారికి ప్రవేశం లేకుండా కఠినంగా వ్యవహరిస్తు చర్యలు తీసుకుంటున్న సందర్భంగా వారికి మద్దతుతోపాటు వారికి అభినందనలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా భారత ప్రభుత్వం మరింత అంతర్గతంగా పక్క దేశాలతోటి కఠినంగా గట్టిగా ఉంటూ ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వాన్ని కోరారు. బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆలయ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, తాహాశిల్దార్ ముద్దసాని రమేష్, ఆలయ చైర్మన్ చొల్లోటి శంకరయ్య, అర్చకులు శేషం నరసింహ చార్యులు, శేషం సుధీర్ చార్యులు, కాంగ్రెస్ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, బొలిశెట్టి శివయ్య, ఆలయ ఈవో కొండపర్తి రాజ్ కుమార్, మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్, చిట్టుమల రవీందర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి బూట్ల కవిత, మాజీ కార్పొరేటర్ గుర్రం మురళి గౌడ్, కాటం సంపత్ రెడ్డి, పోటు మల్లారెడ్డి, ఎనగందుల లక్ష్మణ్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, ఓరుగంటి భారతీదేవి, పోలు స్వప్న యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణు, మహమ్మద్ షాబుద్దీన్, అందె మేకల పరశురాములు, పచ్చిమట్ల జగన్, గట్టు ప్రశాంత్, బోయిని వంశీకృష్ణ, ఎనగందుల శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి నెట్ బాల్ క్రీడలు



రాయికల్ ,వాయిస్ టుడే : రాయికల్ పట్టణంలో గల వివేక వర్ధిని పాఠశాల మైదానం లో జరుగుతున్న నాలుగోవ జిల్లా స్థాయి నెట్ బాల్ సబ్ జూనియర్ బాల బాలికల ఛాంపియన్ పోటీలు జరిగాయి ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన తహసీల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యాం మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో పోటీ తత్వాన్ని స్ఫూర్తిని కలగజేస్తాయని గెలుపు ఓటములు సహజమే ఓడిన వారికి గెలుపు కోసం గెలిచిన వారు మరో గొప్ప విజయం కోసం నిత్యం సాధన చేయాలని ఆయన పిలుపునిచ్చారు యువత గొప్ప లక్ష్యలను ఎంచుకొని వాటికోసం శ్రమించి భవిష్యత్తులో గొప్పగా రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

**జిల్లా స్థాయి పోటీలు విజేతలు**

**బాలికల విభాగం:**

మొదటి బహుమతి వివేక వర్ధిని హై స్కూల్
రెండవ బహుమతి వారియర్స్ రాయికల్
మూడవ ప్రైజ్ జిల్లా పరిషత్ లక్ష్మీ పూర్ మరియు వాగ్దేవి మల్యాల క్రీడాకారులు

**బాలుర విభాగంలో**

మొదటి బహుమతి ప్రతిభ హై స్కూల్ నూకపల్లి
రెండవ బహుమతి వివేక వర్ధిని హై స్కూల్ రాయికల్
మూడవ బహుమతి

సూపర్ సెవెన్ జగిత్యాల మరియు అక్స్ పర్డు హైస్కూల్ లకు చెందిన క్రీడాకారుల బహుమతులు అందజేశారు

ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ కమిషనర్ మనోహర్ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ జి గౌతమ్ , సౌమ్య రెడ్డి , మల్లీశ్వరి , నవీన్ , భూమేష్, యశ్వంత్, సుమంత్, సురేందర్, అక్షయ్, సాయి క్రీడాకారులు మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 2.75 లక్షల రూపాయల విలువగల అయిదున్నర కిలోల గంజాయి పట్టివేత



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే8: గురువారం ఉదయం నిషేదిత గంజాయిని ఏడుగురు మగ వ్యక్తులు,మూడు మోటారు సైకిళ్లపై ఊట్లపల్లి వైపు నుండి అశ్వారావుపేట వైపుకి వస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు వాహన తనిఖీలు చేస్తుండగా అశ్వారావుపేట పోలీసులు భద్రాచలం రోడ్డులోని హెచ్పిపెట్రోలు బంకు వద్ద పట్టుకుని విచారించడమైనది.వీరి వద్ద నుండి 5.5 కేజీల గంజాయి,06 సెల్ఫోన్లు,03 మోటారు సైకిళ్ళు స్వాదీనపరచుకోవడమైనది.

నిషేదిత గంజాయితో పట్టుబడిన ముద్దాయిలు

1).షేక్ ఫిరోజ్ ఖాన్ గ్రామం /అశ్వారావుపేట ( వ్యాపారి)
2).గండికోట.ప్రభు కుమార్ గ్రామం అశ్వారావుపేట (వ్యాపారి)
3) పసుపులేటి.గోపీచంద్ శ్రీను గ్రామం అశ్వారావుపేట (వ్యాపారి)
4) పుట్టా.జగదీష్ గ్రామం వేగవరం,జంగారెడ్డిగూడెం మండలం,(వినియోగదారుడు)
5) ఆవుల.సుధీర్ రెడ్డి గ్రామం ఇర్లపాడు, శావల్యాపురం-మండలం (వినియోగదారుడు)
6) తిరువీధుల కార్తీక్ గ్రామం ఉప్పలూరు,కంకిపాడు-మండలం (వినియోగదారుడు)
7).బుల్లా సంజయ్ గ్రామం చంపాపేట్, హైదరాబాద్, /పెనుమూలి,దుగ్గిరాల-మండలం ( వ్యాపారి)

వీరితో పాటు పరారీలో ఉన్న గంజాయి వ్యాపారి అయిన 8.రాము (సప్లయర్ ) కొంత మంది ( వినియోగదారులు) ఉన్నారని తెలిసింది. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడమైనది. అశ్వారావుపేట సిఐ పి.నాగరాజు,ఎస్సై టి.యాయతి రాజు, హెడ్ కానిస్టేబుల్ నాగేంద్ర రావు, కానిస్టేబుళ్ళు హరిబాబు,కృష్ణ ప్రసాద్, పి.రమేష్ రావు,రామకృష్ణ,నరేష్ బాబు యమ్.భానుచందర్, ఎన్.వెంకటేశ్వరరావు, బి.సంతోష్ లు పాల్గొన్నారు.

## ంబేద్కర్ కాలనీ యువకులకు క్రికెట్ కిట్టు



హుజూర్నగర్ మే 8 (వాయిస్ టుడే ప్రతినిధి) గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో బరిగల సైదులు వెంకటమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు సతీష్ సర్వారం అంబేద్కర్ కాలనీ యువకులకు క్రికెట్ కిట్టు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్నాటి నాగిరెడ్డి మాజీ సర్పంచ్ బరిగెల వీరయ్య .సిద్ధం వెంకటేశ్వర్లు పగిడి అంజయ్య. ఆత్కూరి వెంకటేశ్వర్లు. బైరి సైదులు పేరుపంగు వెంకన్న మెడిసిన్ మెట్ల చిన్న సైదులు మరి కొంతమంది క్రీడాకారులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో బర్రె మృతి

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా మే-08వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి గ్రామానికి చెందిన కొల్లూరి రాజయ్య అనే రైతు బర్రె విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది. 11 కెవి వైర్ కింద పడి తగలడంతో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు బాధితుడు తెలిపాడు. మా కుటుంబానికి బర్రె జీవనాధారం అని ప్రతిరోజు ఐదు లీటర్లు పాలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటుమని, తెలిపాడు. బర్రె విలువ ఎనభై వేలు ఉంటుందని, తనకు నష్టం వాటిల్లిందని విద్యుత్ శాఖ అధికారులు స్పందించి న్యాయం చేయాలని అలాగే నష్టపరిహారాన్ని ఇచ్చి మా కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు కొల్లూరి రాజయ్య తన గోడు వ్యక్తం చేశారు..



## గౌడ సంఘం ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా మే-08వాయిస్ టుడే: బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ యాభై నాలుగవ జన్మదినం పురస్కరించుకొని గురువారం సుల్తానాబాద్ గౌడ సంఘం ఆధ్వ ర్యంలో స్థానిక ఎల్లమ్మ గుడి వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎన్ ఎస్ యు ఐ నాయకుడి నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగాడని, కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం పార్ల మెంట్ లో ప్రాణాలకు తెగించి కొట్లా డిన గొప్ప నాయకుడని అని కొనియాడారు.నాడు ఆంధ్ర నాయకులు పెప్పర్స్ స్ప్రే దాడి చేసినా తెలంగాణ రాష్ట్ర కోసం తెలంగాణ ఎంపీల అందరిని ఒక తాటిపై తీసుకొచ్చి సోనియా గాంధీని, ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ ను మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు పోన్నం ప్రభాకర్ అని అన్నారు.ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గా ఉండి బీసీలకు నలభై శాతం రిజర్వేషన్ కావాలని ఉద్యోగులకు విద్యార్థు లకు రాజకీయంగా నలభై రెండు శాతం రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రిని మెప్పించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించారని పేర్కొన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యా లతో ఎప్పుడూ చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం సత్యనారాయణ గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, గడ్డం అంజయ్య గౌడ్, అంతటి లచ్చయ్య గౌడ్, అంతటి సాగర్ గౌడ్, పోడేటి వెంకటేష్ గౌడ్, కొయ్యడ ఎల్లయ్య గౌడ్, శ్రీకాంత్ గౌడ్, పొన్నం మధుకర్ గౌడ్, అంతటి రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు..



## నిరుపేదకు అండగా నిలిచిన మిత్ర బృందం

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మే-08వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కన్నాల సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా పంతొమ్మిది వందల తొంభై రెండు సంవత్సరం పదవ తరగతి క్లాస్ మిత్రులు అందరూ కలిసి తమ వంతు ఆర్థిక సాయం గా వారి కుటుంబ అవసరాల నిమిత్తం పది వేలు నగదు, పదివేల విలువగల బియ్యం వంట కిరాణా సామానులు మిట్టపల్లి ప్రవీణ్ చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మిట్టపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ బాల్య మిత్రుని మరణం తీరని లోటని, వారి కుటుంబాన్ని ఓదార్చి అండగా ఉంటామని అన్నారు. అనంతరం ఐల సాంబమూర్తి, అంత్యక్రియలు చేసినందుకు, అలాగే ఆర్థిక సాయం చేసిన కందునూర్ కుమార్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గజ బింకర్ శ్రీనివాస్, కామణి వెంకటరమణ విజయ్, సర్వర్ పాషా, క్యాంపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

## క్రీడాకారులకు వాలీబాల్అ పంపిణీ



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా మే-08వాయిస్ టుడే: సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాలీబాల్ సమ్మర్ క్యాంప్ లో పాల్గొంటున్న క్రీడాకారుల కోసం గురువారం సాయంత్రం దాతలు రెండు సూపర్ వ్యాలీ వాలీ బాల్స్ ను అందించడం జరిగింది. ఈ వాలీబాల్స్ అందించిన దాతలు నలుమాచు రమేష్,, అమిరిశెట్టి తిరుపతి లకు స్పోర్ట్స్ క్లబ్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్, సీనియర్ క్రీడాకారులు గాజుల రాజమల్లు, సీనియర్ రిపోర్టర్ సామల హరికృష్ణ, దొడ్ల దేవేందర్ పటేల్ పాల్గొన్నారు.




అంబర్ పేట :మే 08బీ( వాయిస్ టూ డే) : తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగం నేత అంబర్పేట్ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాజశేఖర్ గంగపుత్ర ఆధ్వర్యంలో అంబర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న శ్రీ కిరణ్ కుమార్ ని శాలువాతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అంబర్పేట్ డివిజన్ పరిధిలో రాత్రుల పూట మరియు కూరగాయల సంత సందర్భంలో ప్రజలకు రవాణా విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హొటల్ గ్రీన్ ల్యాండ్ వద్ద అక్రమంగా కార్లను మోటారు వాహనాలను,పార్కింగ్ స్థానికులు కాని వారు వచ్చి పార్కింగ్ చేసి వెళుతున్నారని ఈ విషయమై చాలాసార్లు అధికారులకు విన్నవించామని, వాటిని పరిష్కరించే దిశగా ప్రయత్నం చేయాలని సందర్భంగా వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉదయ్, సాయిరాం, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో శాంతిభద్రత ముందస్తు చర్యలు : జిల్లా ఎస్పీ డి జానకి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మే8: పాలమూరు జిల్లా ఎస్పీ డి. జానకి, నేతృత్వంలో జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించి పలు ముందస్తు భద్రత చర్యలు చేపట్టబడ్డాయి. ముఖ్యమైన వివరాలు క్రింది విధంగా దేశ సరిహద్దుల్లో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా మహబూబ్ నగర్ జిల్లాలో ముందస్తు భద్రత చర్యలు జిల్లా వ్యాప్తంగా పోలీసులు అప్రమత్తంగా విధుల్లో ఉంటున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసుల సెలవులు రద్దు చేసి 24 గంటల పాటు విధుల్లో ఉండేలా చర్యలు తీసుకున్నాం. ప్రజలు ఎవ్వరు కూడా అనుచిత పోస్టులు, తప్పుడు సమాచారం ప్రసారం చేయొద్దు. దేశ భద్రత, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఏవైనా వ్యాఖ్యలు చేయరాదు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు చేయడం నిషిద్ధం. సోషల్ మీడియాలో పటిష్ట నిఘా కొనసాగుతుంది. చట్టానికి లోబడి వ్యవహరించాలి. అనుమానాస్పద వ్యక్తుల గురించి పోలీసులకు సమాచారం అందించాలి. గుర్తింపు లేకుండా ఉన్నవారికి లాడ్జలలో వసతి కల్పించవద్దు. డ్రగ్స్, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడంలో సహకరించాలి జిల్లా ప్రజలకు సూచనలు తెలిపారు.